


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

విభజన చట్టం హామీల అమలు ద్వారా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. 10 ఏళ్ల రాష్ట్ర విభజన చట్ట కాలపరిమితి మరికొద్ది నెలల్లో ముగుస్తున్నా... వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర హక్కులు కాపాడ లేకపోయింది. 31 మంది ఎంపీలు ఉండి కేంద్రం నుంచి రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు చెప్పాలి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

### గత నాలుగేళ్లుగా రోజుకో రైతు ఆత్మహత్య

# సరిలేరు నీకెవ్వరూ జగన్‌రెడ్డీ!




- జగన్ నాలుగేళ్ల పాలనలో 166 శాతం పెరిగిన రైతన్నల ఆత్మహత్యలు
- ప్రతి రైతు తలపై దేశంలోనే అత్యధికంగా అప్పు
- పంటల సేకరణలో కోతతో నష్టపోతున్న రైతులు
- ధరల స్థిరీకరణ, ప్రకృతి విపత్తుల సహాయ నిధి హామీలు మరచిన ముఖ్యమంత్రి
- రైతు భరోసా, పంటల బీమా, రుణాలపై వడ్డీ పథకాల్లో మోసం
- పంటలు కొనుగోలు చేయటం కూడా ప్రభుత్వం దయాదాక్షిణ్యమా?
- రైతన్న కోసం చంద్రన్న అమలు చేసిన పలు పథకాలు రద్దు
- అయినా... రైతుకు తానిస్తున్న భరోసా ఎక్కడా లేదని బొంకుతున్న జగన్‌రెడ్డి

8

జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుంచి రైతన్నలు రోజురోజుకి సంక్షోభంలోకి మరింతగా కుంగిపోతున్నారు. పర్యవసానంగా ఆయన పాలనలో ఇప్పటి వరకు రోజుకో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. గత తెలుగుదేశం ఐదేళ్ల ప్రభుత్వ కాలంతో పోలిస్తే రైతుల నేడు రైతుల దుస్థితి ఎలా వుందో దీన్ని బట్టే తెలుస్తోంది. రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే నవ్యాంధ్ర మూడవ స్థానం, కౌలు రైతుల ఆత్మ హత్యల్లో రెండవ స్థానం సాధించటం ఈ దైన్య స్థితికి అద్దం పడుతోంది. రైతున్నలపై దేశంలోనే అత్యధికంగా అప్పులుండటం దీనికి మరో సాక్షాత్కారం.

### అరాచకాలకు పాల్పడుతున్న వారికి

# గుణపాఠం చెబుతా!



- సైకోపాలనలో పాఠాలు చెప్పే మాస్టర్లకే భద్రత లేదు
- బాబాయ్ మర్డర్ జగనాసుర రక్తచరిత్ర
- దళితులను చంపడానికి స్పెషల్ లైసెన్సులిచ్చారు
- వంద సంక్షేమ పథకాలను రద్దుచేసిన ఏకైక సిఎం జగన్
- ప్రకాశం జిల్లాకు జగన్ వచ్చాక చేసింది ఏమిటి?
- కొండపిని అరాచకాలకు అడ్డాగా మార్చిన వైసిపినేతలు
- కె.అగ్రహారం బహిరంగసభలో నారా లోకేష్ సింహగర్జన

4,5

### కేంద్ర పథకానికి

# బులుగు రంగు

### తోడు పేరుతో దగా




- జగన్ మరో బడాయి బటన్ నొక్కుడు
- పీఎం స్వనిధిని "తోడు"గా మార్చేసిన వైనం
- నేటి లబ్ధిదారుల్లో కేంద్ర లబ్ధిదారులే 4.80 లక్షలు
- టీడీపీ హయాంలోనే చిరువ్యాపారులకు ఎక్కువ సాయం
- సాయం మూరెడు.. ప్రచారం బారెడు

10

**యువగళం పాదయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: 2092.9 కి.మీ.

18-7-2023 నడిచిన దూరం: 10 కి.మీ.

మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# కొండపిలో హోరెత్తిన యువగళం పాదయాత్ర

## దారిపొడవునా యువనేతపై వెల్లువెత్తిన అభిమానం ◆ కనిగిరి నియోజకవర్గంలోకి ప్రవేశించిన పాదయాత్ర

కొండపి: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కొండపి అసెంబ్లీ నియోజకవర్గంలో హెూరెత్తింది. 158వరోజు యువగళంలో భాగంగా కె.అగ్రహారంలో నిర్వహించిన బహిరంగసభకు జనం పోటెత్తారు. యువగళం రాకతో అగ్రహారం వీధులు జనసంద్రాన్ని తలపించాయి. లోకేష్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు సమీపంలోని భవనాలపైకి ఎక్కారు. యువనేత పాదయాత్రకు కనీవినీ ఎరుగని రీతిలో స్పందన లభించింది. అడుగడుగునా మహిళలు, యువకులు లోకేష్ ను చూసి, ఫోటోలు దిగేందుకు పోటీపడ్డారు. దారిపొడవునా మహిళలకు యువనేతకు హారతులు పట్టి నీరాజనాలు పలికారు. చెరువుకొమ్ముపాలెంలో ఓ పొగాకు గోడౌన్ లోకి వెళ్లిన లోకేష్...అక్కడి మహిళా కూలీల ఇబ్బందులను తెలుసుకున్నారు. చాలీచాలని సంపాదన, పెరిగిన ధరలతో సతమవుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. త్వరలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం ధరలు తగ్గిస్తుంధని భరోసా ఇచ్చి యువనేత ముందుకు సాగారు. చెరుకువారిపాలెం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర... చెరువుకొమ్ముపాలెం, కె.అగ్రహారం, పరుచూరివారిపాలెం మీదుగా పాలేటి గంట వద్ద కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కనిగిరి ఇన్ ఛార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నేతృత్వంలో పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు యువనేతకు భారీ గజమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ దేవతను దర్శించుకున్నారు. 158వరోజ యువనేత లోకేష్ 10 కి.మీ. ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2092.9 కి.మీ. మేర పూర్తయింది.









## క్రిష్టియన్‌ల సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

169 99% హామీల అమలు అంటే ఇదేనా?




క్రిష్టియన్ మైనారిటీలు

◆ పాస్టర్లకు వివాహ రిజిస్ట్రార్ లైసెన్స్ పద్ధతిని సులభతరం చేస్తాం.

నేడు

అర్హులను పక్కనపెట్టి
అనర్హులకు సర్టిఫికేట్లు -
జాతీయ క్రైస్తవ సంస్థలు సైతం
జగన్ తీరును తప్పుపట్టాయి.

జగన్ పాలనలో క్రిష్టియన్‌ల ఆస్తులకు రక్షణ లేదు

మార్పు కోసం యువగళం

చైతన్యరథం

### అరాచకాలకు పాల్పడుతున్న వారికి

# గుణపాఠం చెబుతా!

కొండపి: తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలపై వైసిపి నేతల చేస్తున్న అరాచకాలన్నీ గుర్తు పెట్టుకుంటా...మేం అధికారంలోకివచ్చాకవారికి సినిమా చూపిస్తానని యువనేత నారా లోకేష్ తీవ్రంగా హెచ్చరించారు. కొండపి అసెంబ్లీ నియోజకవర్గం కె.అగ్రహారంలో నిర్వహించిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ పెద్ద సైకోని చూసుకొని చిన్న సైకోలు రెచ్చిపోతున్నారు. సైకో జగన్ పాలనలో బడిలో పాఠాలు చెప్పే మాస్టారుకి భద్రత లేదు. అఖరికి పోలీస్ స్టేషన్ లో పోలీసులకు కూడా భద్రత లేదు. అంగన్వాడీ టీచర్లకు కూడా రక్షణ లేదు. బాబాయ్ గొడ్డలి పోటుని ఆదర్శంగా తీసుకోని విజయనగరం జిల్లా రాజాంలో ఎంతో మంచి పేరు ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణని వైసిపి నేతలు బొలెరోతో గుద్దారు. కొన ఊపిరితో ఉన్న మాస్టారుని రాడ్లతో కొట్టి, కళ్లు పొడిచి చంపేసారు. ఆ దుర్మార్గులను టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శిక్షిస్తాం.



## కొండపి నేలపై పాదయాత్ర అదృష్టం

కొండపి దద్దరిల్లింది.టిడిపి కంచుకోట కొండపి. వరాహ లక్ష్మినరసింహస్వామి అలయం, వల్లూరమ్మ అలయం ఉన్న పుణ్య భూమి కొండపి. కొండపి రూపురేఖలు మార్చిన గొప్ప నేత స్వర్గీయ దామచర్ల అంజనేయులు. పొగాకు రైతుల కష్టాలు చూసి కొండపిలో పొగాకు బోర్డు ఏర్పాటుచేసింది స్వర్గీయ ఎన్టీఆర్. ఎంతో ఘన చరిత్ర ఉన్న కొండపి నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

## చంద్రయాన్ -3 సక్సెస్... జగన్‌లో వణుకు!

యువగళం...మనగళం... ప్రజాబలం. చంద్రయాన్ 3 సక్సస్ అయ్యింది. జగన్‌కి కోపం వచ్చింది. మొన్న జగన్ టీవీ చూస్తుంటే ఇస్రో చంద్రయాన్ 3 సక్సస్ అయ్యింది అనే వార్త వస్తుంది. ఆ వార్త చూసి జగన్ కి విపరీతమైన కోపం వచ్చింది. వెంటనే ప్యాలస్ బ్రోకర్ సజ్జలని పిలిచి చితకబాదాడు. సజ్జలకి అర్థం కాలేదు అసలు నన్ను ఎందుకు తిడుతున్నాడు అనుకున్నాడు. భయపడుతూనే ఏం జరిగింది సార్ అన్నాడు సజ్జల. చంద్రయాన్ అని పేరు పెడితే ఏం పీకావ్? అధికారంలో ఉన్నది మనమా? చంద్రబాబా?అని అడిగాడట. జగన్యాన్ అని పేరు పెట్టకపోతే ఇస్రో దగ్గరకి జేసీబీ పంపుతాం అని వార్నింగ్ ఇవ్వాలి కదా అన్నాడు. అక్కడికి జేసీబీ పంపితే మనం జీవితాంతం చిప్పకూడు తినాల్సిందే సార్ అన్నాడట సజ్జల.

## పోలీసులపైనే దాడిచేస్తున్న పిల్లసైకోలు

ఇంకో పిల్ల సైకో ఏకంగా పోలీస్ స్టేషన్ లోనే ఎస్ఐపై దాడి చేసాడు. సూళ్లూరుపేటలో దళిత ఎస్ఐ రవిబాబు అతని డ్యూటీ చేసారు. రౌడీషీట్ లో ఉన్న వైసిపి నేత సునీల్‌రెడ్డిని కౌన్సిలింగ్‌కి పిలిచారు. ఏకంగా ఆ సునీల్‌రెడ్డి దళిత ఎస్ఐ రవిబాబుపై దాడి చేసాడు. పైగా ఎస్ఐపై రివర్స్ కేసు పెట్టాడు. పోలీసులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటి? ముందు టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడి చేసాడు. అంతా మనకెందుకులే అనుకున్నారు.ఆ తరువాత జగన్ బీసీలు, దళితులు, మైనార్టీలపై దాడి చేసాడు. అంతా మనకెందుకు లే అనుకున్నారు. జగన్ ఇప్పుడు ప్రజల పైనా, పోలీసుల పైనా దాడి చేస్తున్నాడు. ఇంకా చేతగాని వాళ్లలా చూస్తూ ఊరుకుందామా? పోరాడదామా? సైకోకి సినిమా చూపించొద్దా?

## ఊరికో ప్యాలెస్ ఉన్నోడు పేదవాడా?

జగన్ కులం క్యాష్, జగన్ మతం క్యాష్, లక్ష కోట్లు ఆస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లిలో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్‌లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్‌లు ఉన్న వాడు పేదవాడా? సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నవాడు పేదవాడా?

## జగన్ డిల్లీకి ఎందుకెళ్లాడు?

జగన్ స్పెషల్ ఫ్లైట్‌లో మళ్లీ ఢిల్లీ ఎందుకు వెళ్లాడు? మొదటి అప్షన్ బాబాయ్ మర్డర్ కేసులో ఏ8 అవినాష్ కి కాపాడటానికి. రెండో ఆప్షన్ ఏ9 గా జగన్ పేరు పెట్టకుండా ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికి. మూడో అప్షన్. భార్య భారతీరెడ్డి గారిని కేసు నుండి తప్పించాడనికి. నాలుగో ఆప్షన్. ఆల్ ది ఎబోవ్. ఇప్పుడు చెప్పండి పిన్ని పసుపు, కుంకుమ చెరిపేసింది ఎవరు? పిన్ని తాళి తెంచింది ఎవరు? చెల్లిపైనిందలు వేసింది ఎవరు? బాబాయ్ మర్డర్ ఎవరి రక్త చరిత్ర? జగనాసుర రక్త చరిత్ర.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీఅకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది.అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు 3సార్లు బాదుడే బాదుడు, ఇంటిపన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100, మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.

## దమ్ముంటే బిల్లులపై స్టిక్కర్లు వేయండి

జగన్‌కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్.

## మహిళల కన్నీళ్లు తుడిచేందుకే మహాశక్తి!

జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు. 2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. మహిళల కష్టాలు తీర్చేందుకే భవిష్యత్తు కు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... అడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4)ఉచిత ప్రయాణం:- మహిళ లకు ఉచిత ప్రయాణం.

## యువతకు నిరుద్యోగ భృతి ఇస్తాం

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## నకిలీ విత్తనాలతో రైతుల ఆత్మహత్యలు

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టిడిపి మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

చైతన్యరథం

## అరాచకాలకు పాల్పడుతున్న వారికి

# గుణపాఠం చెబుతా!



### ఉద్యోగులనూ వదలని జగన్!

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4సరెండర్స్, 8 టీఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.

### బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26వేల బిసిలపై అక్రమకేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. 15 ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే సీఎం స్పందించలేదు. అమర్నాథ్‌గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వరరెడ్డిని అడ్డుకున్నాడు. బీసీలు అంటే జగన్‌కి చిన్నచూపు. అమర్నాథ్‌గౌడ్ బీసీ కాబట్టే జగన్ ఆ కుటుంబాన్ని పరామర్శించాడనికి కూడా వెళ్లలేదు. టిడిపి అమర్నాథ్ కుటుంబాన్ని ఆదుకుంది.మేం వచ్చాక అమర్నాథ్ గౌడ్‌ని చంపిన వారిని కఠినంగా శిక్షిస్తాం.

### దళితులను చంపడానికి లైసెన్సులిచ్చారు!

డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. తాడిపత్రి లో వైసిపి నేతల ఒత్తిడి తట్టుకోలేక దళిత సిఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకున్నారు. టిడిపి నేత జేసి ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తల పై కేసులు పెట్టాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఒత్తిడి చెయ్యడంతోనే ఆనందరావు ఫ్యాన్ కి ఉరి వేసుకొని చనిపోయారు. తాడిపత్రి వచ్చినప్పటి నుండి నాన్నకి టెన్షన్స్ పెరిగి ట్రాన్స్ ఫర్‌కోసం ప్రయత్నం చేసారని పెద్ద కుమార్తె భవ్యశ్రీ చెప్పింది.జగన్ ఆ కుటుంబానికి అన్యాయం చేసాడు. ఆనందరావు కుటుంబాన్ని టిడిపి ఆదుకుంటుంది. ఆనందరావు ఆత్మహత్యకు కారణం అయిన వారిని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శిక్షిస్తాం.

### ప్రకాశం జిల్లాకు సైకో జగన్ పీకిందేమిటి?

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు జిల్లా ప్రజలు 2019లో టిడిపి గౌరవాన్ని నిలబెట్టారు. 4 సీట్లు గెలిపించారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకొని అభివృద్ధి చేస్తాం. 2019లో వైసిపి 8సీట్లు గెలిచింది. టిడిపి ఎమ్మెల్యేని కూడా పార్టీలో చేర్చుకున్నారు. మొత్తం 9ఎమ్మెల్యేలు ఉన్నారు అంటేజిల్లా ఎలా అభివృద్ధి చెందాలి? అభివృద్ధిలో దూసుకెళ్ళాలి. కానీ ఉమ్మడి ప్రకాశం జిల్లాకి సైకో జగన్ పీకింది ఏంటి? వెలిగొండ ప్రాజెక్ట్ పనులు ఏడాదిలో పూర్తి చేస్తా అన్నాడు. పూర్తి చేసాడా? 6సార్లు తేదీలు మార్చాడు. నడికుడి-కాళహస్తి పనులు రైల్వే పనులు పూర్తి అయ్యాయా? నేషనల్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు కోసం టిడిపి హయాంలో భూసేకరణ చేసాం. ఆ ప్రాజెక్ట్ జగన్ పాలనలో ఎత్తిపోయింది.

### గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీశాడు!

జగన్ అధికారంలోకి వచ్చాక రాయల్టీ, కరెంట్ ఛార్జీలు పెంచి గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీసాడు. దొనకొండ వద్ద ఇండస్ట్రియల్ హబ్‌ఏర్పాటు చెయ్యాలని టిడిపి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఆ ప్రాజెక్టుని అటక ఎక్కించింది జగన్ ప్రభుత్వం. గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేసాడు. గేటు కొట్టుకుపోయింది. ప్రాజెక్టు లోని నీరు మొత్తం ఖాళీ చేసారు. జగన్ అసమర్థత కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. 12వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమను తీసుకొస్తే జగన్ తన్ని తరిమేసాడు. అది వచ్చి ఉంటే ఇక్కడ సుబాబుల్, జామాయిల్ రైతులకు ఎంతో మేలు జరిగేది.

### కొండపిని అభివృద్ధి చేసింది టిడిపి!

కొండపిని అభివృద్ధి చేసింది టిడిపి. సామ్సంగ్ ఎస్2 లా కొండపి లో ఎస్2 ఉన్నారు. స్వామి గారు, సత్య జోడి నాతో పోరాడి నిధులు సాధించారు. 2014-19 వరకూ రూ.1500 కోట్లతో కొండపిని అభివృద్ధి చేసింది టిడిపి. నియోజకవర్గంలో డబుల్ రోడ్లు, గ్రామాల్లో సిసి రోడ్లు, అసలు రోడ్లులేని గ్రామాలకు తారు రోడ్లు, పేదలకు ఇళ్లు, వంతెనలు, రూ.60కోట్లతో తాగునీటి పథకం ఇలా చెప్పుకుంటూ పోతే ఒక రోజు పడుతుంది. కానీ తన్నే దున్నపోతు ప్రభుత్వం వచ్చిన తరువాత కొండపి కి ఏం చేసింది? గుండు సున్నా.

### కొండపిని అరాచకాలకు అడ్డాగా మార్చేశారు!

కొండపిని వైసిపి రాబందులు పీక్కొని తింటున్నాయి. ప్రశాంతంగా ఉండే కొండపిని అరాచకాలకు అడ్డాగా మార్చేసారు. కొండపిలో వైసిపి ఒక్క దిక్కులేని పార్టీ. మొదటి ఇంఛార్జ్ దోపిడీకి జనం జడుసుకున్నారు. రెండో ఇంఛార్జ్ వచ్చాడు. ఆయన దెబ్బకి ప్రజలు, సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇతరప్రాంతాలకు పారిపోయే పరిస్థితి వచ్చింది. త్వరలో మూడో ఇంఛార్జ్ రాబోతున్నాడు. అక్కడితో ఆగదు ఎన్నికల లోపు నాలుగో ఇంఛార్జ్ కూడా రావడం ఖాయం. నియోజకవర్గంలో ఇసుక, మట్టిని దోపిడీ చేస్తున్నారు. అంగన్వాడీ పోస్టుల దగ్గర నుండి ఉద్యోగస్తుల బదిలీల వరకూ ప్రతి దానిలో కమీషన్లు.

### హనుమాయమ్మను కిరాతంగా చంపేశారు!

మహిళల పై దాడులు చేస్తున్నారు. అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తున్న హనుమాయమ్మని వైసిపి నేత ట్రాక్టర్‌తో గుద్ది చంపేసాడు. నీ భర్త టిడిపిలో ఉన్నాడు. నిన్ను చంపేవరకూ నిద్రపోను అని ముందే వార్నింగ్ ఇచ్చి మరీ చంపేసాడు. మన సింహం స్వామి గారు చేసిన తప్పేంటి? తన నియోజకవర్గం అభివృద్ధి గురించి పోరాడటం తప్పా? అభివృద్ధి చెయ్యమని అడగటం తప్పా? ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని నిలదీయడం తప్పా? ఒక దళిత ఎమ్మెల్యే పై అక్రమ కేసులు పెట్టి వేధించారు. ఆఖరికి ఆయన చొక్కా చింపి అవమానించారు.

### జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

కొండపి కి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. సంగమేశ్వర ప్రాజెక్ట్ నిర్మించి సాగు, తాగు నీరు అందిస్తాం అని చెప్పి మోసం చేసాడు. పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు ఇస్తాం అన్నాడు. కొండపికి పరిశ్రమలు వచ్చాయా? గురుకుల పాఠశాలల్లో టిడిపి ప్రభుత్వం సీట్లు పెంచితే జగన్ ప్రభుత్వం సీట్లు తగ్గించి దళిత విద్యార్థులకు అన్యాయం చేసింది. 2024లో టిడిపిని భారీ మెజారిటీ తో గెలిపించండి, కొండపిని అభివృద్ధిలో నంబర్1 చేస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం.

### సంగమేశ్వర ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తాం

టిడిపి అధికారంలోకి వచ్చాక సంగమేశ్వర ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం. సాగునీరు అందిస్తాం. పాలేరు, మూసి నదులకు వెలిగొండ తూర్పు కాలువను అనుసంధానం చేస్తాం. మూసి, మునేరు, పాలేరు నదుల్లో చెక్ డ్యామ్స్ నిర్మాణం చేస్తాం. జామాయిల్, శనగ, పొగాకు రైతుల కష్టాలు నాకు తెలుసు. మీ పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఆక్వా రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు.కరెంట్ ఛార్జీలు, ఫీడ్, మందులు, యంత్రాల ధరలు జగన్ ప్రభుత్వం విపరీతంగా పెంచేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తక్కువ ధరకే విద్యుత్ అందజేస్తాం. ఫీడ్, మందులు, యంత్రాల ధరలు తగ్గించి ఆక్వా రైతుల్ని ఆదుకుంటాం. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను. అందరికీ వడ్డీతో సహా చెల్లిస్తా. కొండపిలో ఉన్నా కంబోడియా పారిపోయి నా పట్టుకొచ్చి లోపలేస్తా. నాలుగేళ్లుగా పోరాడుతున్న కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటాను.

# పొగాకు గ్రేడింగ్ మహిళా కూలీలను కలిసిన లోకేష్



కొండపి నియోజకవర్గం చెరువుకొమ్ముపాలెంలో ఓ పొగాకు గోడౌన్ వెళ్లిన యువనేత లోకేష్, అక్కడ పనిచేస్తున్న పొగాకు గ్రేడింగ్ కూలీలను కలిసి, వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రేడింగ్ మహిళా కూలీలు మాట్లాడుతూ సీజనల్‌గా ఏడాదిలో మూడు నెలలు మాత్రమే తమకు పనిదొరుకుతుందని, మిగిలిన రోజుల్లో ఖాళీగా ఉండాల్సి వస్తోంది. పొగాకు పనివల్ల అనారోగ్యానికి గురయ్యే వారికి ప్రభుత్వం తరపున బీమా సౌకర్యం కల్పించాలి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులతో కుటుంబాలను పోషించడం భారంగా మారింది. మీరు అధికారంలోకి వచ్చాక ధరలు తగ్గించి, ఏడాదంతా తమకు పని కల్పించేలా పరిశ్రమలు తీసుకురావాలని పొగాకు గ్రేడింగ్ మహిళా కూలీలు యువనేత లోకేష్‌ను కోరారు.

### చంద్రన్న బీమా పథకాన్ని వర్తింపజేస్తాం

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలన బాదుడే బాదుడు అన్నచందంగా కొనసాగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వస్తువుల ధరలతోపాటు అడ్డగోలు పన్నులను తగ్గిస్తాం. కొండపి ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఈప్రాంతంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పొగాకు గ్రేడింగ్ పనిచేసే మహిళా కూలీలకు చంద్రన్న బీమా పథకాన్ని వర్తింపజేస్తాం.

## కొత్త బ్యారన్లు మంజూరు చేయాలి

### పొగాకు రైతులు

కొండపి అసెంబ్లీ నియోజకవర్గం చెరువుకొమ్ముపాలెంలో పొగాకు రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మాది మెట్టప్రాంతమైన పొగాకు, కంది,మినుము వంటి మెట్టపంటలపైనే ఆధారపడుతున్నాము. గత 20ఏళ్లుగా పొగాకు బ్యార్లకు కొత్తగా లైసెన్సులు మంజూరు చేయడం లేదు. పొగాకు పండించే రైతులకు కొత్తబ్యారన్ల మంజూరుకు చర్యలుతీసుకోవాలి. మాది మెట్టప్రాంతమైనందున పనుల్లేక కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక మా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఆదుకోండి. భోగనంపాడు గ్రామపంచాయితీ పరిధిలోని సర్వే నెం.423లో 600 ఎకరాల గయాళా భూములు రైతులు సాగుచేస్తున్నారు.మీరుఅధికారంలోకి వచ్చాక పట్టాలు ఇప్పించండి.చెరువుకొమ్ముపాలెంలో గత ప్రభుత్వంలో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం కింద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేశారు, ప్రస్తుతం ఆ స్కీమ్ మూతపడింది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌ను పునరుద్ధరించాలి. పాలేటీపల్లి రిజర్వాయర్ ద్వారా మా ప్రాంతానికి కెనాల్ ద్వారా నీటి సౌకర్యం కల్పించండి. భోగనంపాడు పంచాయితీ పరిధిలో వైసిపి ప్రభుత్వం పేదలకు వాగుపోరంబోకు, చెరువుతొట్లు, వంకల్లో నిరుపయోగమైన స్థలాలు ఇవ్వడంతో ఎవరూ ఇళ్లు కట్టలేదు. మీరు అధికారంలోకి వచ్చాక ఆవాసయోగ్యమైన స్థలాలు కేటాయించండి. కొంతమందికి రాజకీయ కారణాలతో పింఛన్లు నిలిపివేశారు. వాటిని పునరుద్ధరించండి.వ్యవసాయదారులకు ఈ ప్రభుత్వం వచ్చాక సబ్సిడీ పనిముట్లను నిలిపివేశారు, వాటిని కొనసాగించాలి.

### టుబాకో బోర్డు అధికారులతో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోయింది. గత నాలుగేళ్ల వైసిపిపాలనలో దేశం మొత్తమ్మీద ఎపి రైతులను అప్పుల్లో మొదటిస్థానంలో నిలిపారు. రైతుల ఆత్మహత్యల్లో 3వస్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానానికి చేర్చారు. జగన్ నేతృత్వంలో దివాలాకోరు ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు కరెంటు బిల్లులు కట్టలేక మూలనపెట్టింది. పొగాకు రైతులకు బ్యార్లన్ల మంజూరుపైటు బాకో బోర్డు అధికారులతో చర్చించి, రైతులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. దీర్ఘకాలంగా గయాళా భూములను సాగుచేసిన వారికి పట్టాలిచ్చే అంశాన్నిపరిశీలిస్తాం. పేదలకు ఆవాసయోగ్యమైన స్థలాలు కేటాయించి, పక్కాఇళ్లు నిర్మించి ఇస్తాం. కొండపి ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి, వలసలను నివారిస్తాం.

## ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయాలి

### పొన్నలూరు మండల ప్రజలు

కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండలం బాలిరెడ్డిపాలెం, కోటపాడు, కల్లూరివారిపాలెం, జెడ్ మేకపాడు,ఓరుగంటివారిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్ర సమర్పించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సంగమేశ్వరం ప్రాజెక్టు మా ప్రాంతానికి మంజూరు చేశారు. మా గ్రామాలు ముంపు ప్రాంతంలో ఉండడంతో బ్రిడ్జి కూడా మంజూరుచేశారు. 15ఏళ్లు గడుస్తున్నా ప్రాజెక్టు, బ్రిడ్జి రెండూనిర్మించ లేదు. మా గ్రామస్తులమంతా బ్రిడ్జి దాటి ఒ.వి రోడ్డుకు రావాలి. బ్రిడ్జి, ప్రాజెక్టుతో ముడిపడి ఉన్నందున మాకు చాలా సమస్యగా ఉంది. మీరు అధికారంలోకి వచ్చాక ఒ.వి రోడ్డు వెళ్లడానికి ప్రత్యామ్నాయ దారిఏర్పాటు చేయాలి.ప్రాజెక్టును పూర్తిచేసి మాసమస్యలను పరిష్కరించాలి.

### సంగమేశ్వర ప్రాజెక్టు, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేస్తాం

రాష్ట్రంలో జగన్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై 68,294కోట్లు ఖర్చుచేస్తే,ఈ ప్రభుత్వం వచ్చాక నాలుగోవంతు కూడా ఖర్చుచేయ లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సంగమేశ్వర ప్రాజెక్టు, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేస్తాం. ఒ.వి.రోడ్డుకు వెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తాం.

## తాగునీరు అందించాలి:

### పెద్దలవలపాడు గ్రామస్తులు

కనిగిరి నియోజకర్గం పెద్దలవలపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిత్రం సమర్పించారు. కనిగిరి నియోజకవర్గంలో ప్రజలు తాగునీటి కోసం వర్షాధారంగా ఉన్న ఉపరితల నీటిపై ఆధారపడుతున్నారు. దీనివల్ల ఎక్కువమంది ఆర్థరైటిస్, ఇతర వ్యాధులకు గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని పిసి పల్లి, ఇతర మండలాలకు కృష్ణాజలాలను అందించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఒక్క గ్రామానికి కూడా తాగునీరు అందించిన పాపానపోలేదు. కనిగిరి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కృష్ణా జలాలను సరఫరాచేసి, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలి.


### ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు గుక్కెడు నీళ్లందించలేని చేతగాని ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం. జగన్మోహన్‌రెడ్డికి అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజల దాహం తీర్చడంపై లేదు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాటుచేస్తాం. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయడం ద్వారా మెట్టప్రాంతంలో సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తాం.













158వరోజు
నారా లోకేష్
యువగళం
రాకతో అగ్రహారం
వీధులు
జనసంద్రాన్ని
తలపించాయి













చైతన్యరథం

## గత నాలుగేళ్లుగా రోజుకో రైతు ఆత్మహత్య

# సరిలేరు నీకెవ్వరూ జగన్‌రెడ్డీ!




జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతన్నలు రోజురోజుకి సంక్షోభంలోకి మరింతగా కుంగిపోతున్నారు. పర్యవసానంగా ఆయన పాలనలో ఇప్పటి వరకు రోజుకో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. గత తెలుగుదేశం ఐదేళ్ల ప్రభుత్వ కాలంతో పోలిస్తే రైతుల నేడు రైతుల దుస్థితి ఎలా వుందో దీన్ని బట్టే తెలుస్తోంది. రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే నవ్యాంధ్ర మూడవ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవస్థానం సాధించటం ఈ దైన్య స్థితికి అద్దం పడుతోంది. రైతున్నలపై దేశంలోనే అత్యధికంగా అప్పులుండటం దీనికి మరో సాక్షాత్కారం. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంతో పోలిస్తే జగన్ పాలనలో రైతుల ఆత్మహత్యలు భారీగా పెరిగాయి. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేసిన పలు రైతు ప్రయోజనకర పథకాలను రద్దు చేశారు. ఈ పరిస్థితుల్లో నవ్యాంధ్రలోని రైతన్నలు విలవిలలాడుతుంటే.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మాత్రం రైతులకు భరోసా ఇవ్వడంలో సరలేరు నాకెవ్వరూ! అంటున్నారు.

రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు పక్కనున్న తెలంగాణతో పోలిస్తే నాలుగేళ్లల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చింది దాదాపు శూన్యమంటూ వచ్చిన వార్తకు స్పందిస్తూ జగన్ రెడ్డి అక్రమ మానస పత్రిక 'సాక్షి' జులై 17 సంచికలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రైతుకు ఇస్తున్న భరోసా మరెక్కడా లేదంటూ ఒక ఫుల్ పేజి కథనాన్ని అసంబద్ధపు వ్యాఖ్యలు, అసత్యాలతో వండి వార్చింది. కపట సాక్షి కథనమంటే జగన్ పలుకే కదా! వాటిని ఇప్పుడు పరిశీలిద్దాం.

### రైతుల ఆత్మహత్యలు

గడచిన మూడేళ్లలో రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి నరేంద్రసింగ్ ఈ సంవత్సరం ఫిబ్రవరి 27న లోక్‌సభలో చెప్పినట్లు సాక్షి రాసింది. అయితే అదేపత్రిక తనవ్యాసంలో ఒకపట్టికలో ఇచ్చిన సమాచారం ప్రకారం 2019లో 317రైతుల ఆత్మ హత్యలు జరగగా...2022నాటికి అవి 303కు తగ్గినట్లు పేర్కొంది. కేవలం 14 మంది రైతుల ఆత్మహత్యలు తగ్గటం గణనీయమైన ప్రగతికిందకు వస్తుందా?

గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 450 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని రాసిన సాక్షి జగనన్న పాలనలో ఈ సంవత్సరం మార్చి నాటికి 1197మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వెల్లడించింది. రైతుల ఆత్మహత్యల్లో ఈ భారీ 165శాతం పెరుగుదల జగన్‌రెడ్డి రైతుకిస్తున్న భరోసా ఫలితమా?

చంద్రబాబుహయాంలో ఆత్మహత్యలు చేసుకున్న 474 మంది రైతులకు పరిహారాన్ని తిరస్కరించారని జగన్‌రెడ్డి తరపున వకాల్తా పుచ్చుకుని రాసిన సాక్షి.. గత నాలుగేళ్లకు పైగా అటువంటి కేసులు ఎన్నింటిని తిరస్కరించారో మాత్రం వెల్లడించలేదు. ఒక విషయంపై రెండు ప్రభుత్వాలను పోలుస్తు న్నప్పుడు తగిన సమాచారాన్ని పాఠకులకు పూర్తిగా అందించకపోవటానికి కారణమేంటి? పలు అంచల్లో ఆత్మహత్యల కేసులను అతి సూక్ష్మంగా పరిశీలిస్తున్న జగన్ ప్రభుత్వం భారీస్థాయిలో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని తిరస్కరించటమే దానికి కారణం.

రైతుల సంక్షేమం, రైతుల ప్రయోజనం కోసం జగన్‌ప్రభుత్వం ఇప్పటివరకు రూ.1.71లక్షల కోట్లు ఖర్చు చేసిందని..ఇంత ఘనత గతంలో ఏ ప్రభుత్వం చేయలేదంటూ జగన్ పత్రిక ఆయన తరపున గొప్పలుచేప్పే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా పలుసత్యాలు దాచిపెట్టింది. రేయింబవళ్లు కష్టపడి రైతులు పండించిన పంటలను సేకరించటం రాష్ట్రప్రభుత్వాల విధానపరమైన బాధ్యత.. అందుకయ్యే ఖర్చును కేంద్రప్రభుత్వం, దాని సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలకు తిరిగి చెల్లిస్తాయి. పంటల సేకరణకు గతనాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించిన సుమారు రూ.60వేల కోట్లనుకూడా జగన్‌రెడ్డి రైతుల పట్లచూపుతున్న కరుణగాసాక్షి నమ్మబలికే కుటిల ప్రయత్నంచేసింది. పనిలో పనిగా.. చంద్రబాబు హయాంలో సంవత్సరానికి 45లక్షల టన్నుల మేరకు ధాన్య సేకరణ జరగగా అది గత సంవత్సరం 37లక్షల టన్నులకు పడిపోయిన వాస్తవాన్ని మరుగునపెట్టారు.

అదే తీరులో ప్రతి రైతుకు 'ప్రధాన్‌మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' కింద ఏటా ఇస్తున్న రూ.6 వేలను కూడా మఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేస్తున్న సాయంగా చెప్పింది సాక్షి. ఈమేరకు రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.12,720 కోట్లను జగన్ అకౌంట్‌లో వేసుకున్నారు.

15.36లక్షల మంది కౌలురైతులకు కూడా రైతు భరోసా అమలు చేస్తానన్న జగన్‌రెడ్డి కేవలం లక్ష మందికి మాత్రమే ఇస్తున్నారు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, మరో రూ.4వేల కోట్లతో ప్రకృతి విపత్తుల సహాయ నిధి ఏర్పాటు చేస్తామన్న జగన్‌హామీలు పూర్తిగాగాలిలో కలిసిపోయాయి.

మరీ విచిత్రంగా.. ఉచిత విద్యుత్ కోసం రూ.40 వేల కోట్లు, సబ్ స్టేషన్లను మెరుగు పరచటానికి మరో రూ.1,700కోట్లు గతనాలుగేళ్లలో ఖర్చుచేయటం జరిగిందని.. అదికూడా జగన్‌రెడ్డి ఘన తేనని చెప్పుకునే ప్రయత్నం జరిగింది. ఉచిత విద్యుత్ సరఫరా జగన్‌రెడ్డితో ఆరంభం కాలేదని దీన్ని అమలు పరచిన గత ప్రభుత్వాలు కూడా ఆమేరకు అవసరమైన ఖర్చులు చేశాయనే వాస్తవాన్ని విస్మరించి జగన్ భజన చేయటం విడ్డూరం.

గత ప్రభుత్వం కంటే రైతు భరోసా కోసం జగన్ రెడ్డి ప్రభుత్వం అధికంగా ఖర్చు చేసిందని చెప్పుకోవాలంటే రెండు ప్రభుత్వాలు అమలుచేసిన పథకాలు, వాటికింద అయిన వాస్తవ ఖర్చులను పూర్తిగా వెల్లడిస్తే అది నమ్మశక్యంగా ఉంటుంది. అయితే.. ఆ ప్రయత్నం చేసే ధైర్యం మాత్రం సాక్షి కనబరచ లేదు. అలా చేస్తే జగన్‌రెడ్డి రైతు భరోసా డొల్లతనం బయటపడుతుందనే భయమే ప్రధాన కారణం.

### రద్దుల రెడ్డి

పలువర్గాల ప్రజల ప్రత్యక్ష ప్రయోజనాల కోసం గత చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టి,అమలు చేసిన పలుపథకాలను విచక్షణారహితంగా, కక్షతో రద్దు చేసిన జగన్‌రెడ్డి ఆయావర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేశారు. అట్టి బాధితుల్లో రైతులుకూడా ఉన్నారు.

లక్ష రూపాయల నుంచి రూ.3 లక్షల వరకు రైతులు తీసుకున్న రుణాలకు పావలా వడ్డీని అమలుచేసి చంద్రబాబు రైతన్నలకు ఎంతో మేలు చేస్తే.. దీనిని రూ.5 లక్షలకు పెంచుతామన్న జగన్‌రెడ్డి ఈ పథకాన్ని కొనసాగిస్తే చంద్రన్నకు ఖ్యాతి వస్తుందనే అక్కసుతో దానిని రద్దు చేశారు. నిరంతరం పెట్టుబడి ఖర్చు పెరిగిపోతున్న నేపథ్యంలో జగన్ వైఖరితో రైతన్నలు ఎంతో నష్టపోతున్నారు. లక్షరూపాయల రుణం వరకు గతంలో సున్నావడ్డీ పథకం కింద చంద్రబాబు ప్రభుత్వం ఆ రుణంపై వడ్డీని నేరుగా బ్యాంకులకు చెల్లిస్తే దీనికి కూడా మెలికపెట్టి సదరు వడ్డీని రైతులు ముందే చెల్లించాలని నిబంధన పెట్టి వారికి ఇబ్బంది కలిగించారు.

ఎస్సీ,ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీతో,చిన్నా, సన్నకారు రైతులకు 90శాతం సబ్సిడీతో చంద్రన్న ప్రభుత్వం అందజేసిన డ్రిప్, స్ప్రింకర్ల సౌకర్యాన్ని కూడా రద్దుచేశారు. ఆక్వా రైతుల కోసం 50శాతం సబ్సిడీతో ఏరియేటర్లు, బోర్లు, మోటార్లను చంద్రన్న అందించగా.. ఇకముందు కుదరనే కుదరదు అన్నారు జగన్‌రెడ్డి.

పలు విధాలుగా నిత్యం నష్టపోయే రైతన్నలకు సాయంగా సంవత్సరానికి రూ.15 వేలు అందించే 'అన్నదాత సుఖీభవ' పథకం కూడా అటకెక్కింది. భూసార పరీక్షల ఆధారంగా రైతన్నలకు ఉచితంగా చంద్రన్న ప్రభుత్వం జింక్, జిప్సమ్, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలను చంద్రన్న అందించగా జగన్ పాలనలో ఇదికూడా మాయమైంది. రైతురథం పథకం కిందగతంలో 23వేల ట్రాక్టర్లను చంద్రన్న రైతులకు అందించగా.. దీనిని కూడా నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్ రెడ్డి.

పంటల బీమా విషయంలో నానా గందరగోళం సృష్టించి సకాలంలో పంటలనష్టం అంచనావేయక, బీమాను జగన్‌ప్రభుత్వం చెల్లించకపోవడంతో పలు విపత్తుల వలన రైతన్నలు భారీగా నష్టపోయినా అరకొరగా నష్టపరిహారం చెల్లిస్తున్నారు. గత కొద్ది రోజులుగా రైతన్నలకు పంటల బీమా పథకం కింద ఎకరానికి రూ.25 నుంచి రూ.300వరకు చెల్లించినట్లుగా వచ్చిన వార్తలు సదరు రైతులనే కాక రైతు శ్రేయోభిలాషులందరినీ దిగ్భ్రాంతికి గురి చేశాయి.

జగన్ హయాంలో మొత్తం పంటల దిగుబడి భారీగా పెరిగిందని కపట సాక్షి రాస్తే.. వాస్తవంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ తాజా అంచనాల ప్రకారం దిగుబడితోపాటు ఉత్పాదకత కూడా పడిపోయిందని వెల్లడైంది. జగన్‌రెడ్డి ప్రభుత్వం నిర్వాకాల వలన వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో 2022-23లో సాగువిస్తీర్ణం16.23 లక్షల మేరకు తగ్గింది.

సేద్యానికి ఎంతో అవసరమైన సాగునీటి అవసరాన్ని గుర్తించిన చంద్రన్న రూ.64వేల కోట్ల ఖర్చుతో దాదాపు 60సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి అందులో 23పూర్తిచేసి 32లక్షల ఎకరాల స్థిరీకరణ చేయగా.. జగన్‌రెడ్డి ఒక్క ఎకరాన్ని కూడా కొత్తగా ఆయకట్టులోకి తేలేదు. రేయంబవళ్లు కష్టపడి నవ్యాంధ్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను చంద్రబాబు 72శాతం పూర్తిచేయగా.. జగన్‌రెడ్డి ఈ ప్రాజెక్టును పూర్తిగా అగమ్యగోచరం చేశారు. గత నాలుగేళ్లలో కేవలం 3-4 శాతం పనులు మాత్రమే జరగటం రైతన్నలపట్ల జగన్‌రెడ్డి నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతోంది.

నవ్యాంధ్ర ప్రగతి రథాలను పరిగెత్తించే రాజధాని అమరావతి నిర్మాణంలో దాదాపు 30 వేల మంది రైతులను చంద్రన్న భాగస్వాములను చేయగా.. విధ్వంసకర జగన్‌రెడ్డి రాజధాని ఉద్యమాన్ని అణచివేసి దాదాపు 3వేల మంది రైతులపై కేసులు కూడా బనాయించి ఏడుగురు ఎస్సీ, బీసీ రైతులకు సంకెళ్లు కూడా వేయించాడు.

రైతన్నల పట్ల ఇంతటి నిర్లక్ష్యాన్ని అణువణువున జీర్ణించుకున్న, అడుగడుగున ప్రదర్శించిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మాత్రం రైతులకు తానిచ్చిన భరోసా మరెక్కడా లేదంటూ బొంకుతున్నారు.

*జగన్ రెడ్డీ! సరిలేరు నీకెవ్వరూ..*
*రైతు వంచకుడిగా!!*

సంపాదకీయం

చైతన్యరథం

# ఆంధ్రప్రదేశ్ వైసీపీ కర మృగాల అభయారణ్యం!

ఆంధ్రప్రదేశ్ వైసిపి క్రూర మృగాల అభయారణ్యంగా తయారు అయింది జగన్ రెడ్డి పాలనలో. వైసిపి నాయకులు నిత్యం దళితులు, గిరిజనులు, బడుగు, బలహీనవర్గాల ప్రజలపై హత్యలు అత్యాచారాలు, దాడులు చేయటం తమ నైతిక హక్కు అన్నవిధంగా వ్యవహరిస్తున్నారు.ఒక పక్కన నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ బులిపిస్తున్న జగన్ రెడ్డి ఆ వర్గాలపై ఉక్కుపాదం మోపుతూ వారికి నరకం చూపిస్తు న్నారు. నాలుగున్నరేళ్లుగా దళితులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల పట్ల జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంత దారుణంగా వ్యవహరించిందో ఆ బాధిత వర్గాల ప్రజలు కూడా గుర్తుపెట్టుకోవాలి .వెనుక బడిన వర్గాల వారి పై దాడులు జరగని రోజంటూ లేదు రాష్ట్రంలో. ఒక పక్కన దళితులపై దమన కాండ సాగిస్తూ మరోపక్క పేదలకు, పెత్తందారులకు యుద్ధం అంటూ ముఖ్యమంత్రి పేదలను రెచ్చ గొడుతున్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ డ్రైవర్‌ను చంపి ఇంటికి నేరుగా డోర్ డెలివరీ చెయ్యడం అధికార పార్టీ దురంహకారానికి పరాకాష్ట. ముఖ్యమంత్రి అనంతబాబుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, ఆయన జైలు నుండి బెయిల్‌పై బయటకు వచ్చిన సమయంలో సన్మానాలు, సత్కారాలు, ఊరేగింపులు చేశారు. చివరకు తన డ్రైవర్‌ను చంపింది తానే అని నిజాన్ని ఎమ్మెల్సీ ఒప్పుకున్నా అధికార పార్టీ అతనికి రాచ మర్యాదలు చేస్తూ ముఖ్యమంత్రిని కలిసి తాను అనుకున్న పనులు వేగవంతంగా చేయించుకుం టున్నారు. ప్రభుత్వాన్ని దళితులకు ప్రశ్నించే హక్కులేదా, వారు కరోనా మాస్క్ అడిగే హక్కుకూడా లేదా? మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్ ను పెడరెక్కలు విరిసి దారుణాతి దారుణంగా వేధించి చంపేశారు. మాస్క్ పెట్టుకోలేదని మరో దళిత యువకుణ్ణి లాఠీలతో చితకబాది చంపేశారు. పులివెందుల్లో దళితుడి హత్య, ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హనుమాయమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపేసారు. ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిని కిరాతకంగా చంపేశారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే దళిత యువకుడిని పోలీస్ స్టేషన్లోనే గుండుకొట్టి అవమానించారు. సిఎం ఇంటికి కూత వేటు దూరంలో ఒక దళిత మహిళను అత్యాచారం చేసి హత్య చేసి చంపేసారు . ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత పై వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్టు అసభ్యకర పోస్టులు పెట్టి మానసికంగా ఇబ్బంది పెట్టడం అత్యంత దుర్మార్గం. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే, సోషల్ మీడియాలో టీడీపీ మహిళా నేత వ్యక్తిత్వ హననం చేస్తారా?అనితపై వికృతంగా సోషల్ మీడియాలో అసభ్యంగా ప్రచారం చేయడం వైసీపీ క్రూర మృగాల మనస్తత్వానికి నిదర్శనం. ఇటువంటి పాలకులు మనకు అవసరమా? అని దళితులు ఎందుకు ఆలోచించరు? ఒక పక్కన దళితుల పై దండ యాత్ర చేస్తూ తమది దళిత ప్రభుత్వం అని చెప్పుకొంటూ దళితులను మోసం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా దళిత, గిరిజనులకు రక్షణ లేకుండా పోయింది. వారు బిక్కు,బిక్కు మంటూ బతకాల్సిన పరిస్తితి. ఒక పక్కన పేదలు, పెత్తం దారులు అంటూ సుద్దులు చెబుతున్న పెద్దమనిషి పాలనలో నెలకు ముగ్గురు ఎస్సీ,ఎస్టీలు హత్యలు జరుగుతుండగా, వారానికి నలుగురు దళిత,గిరిజన మహిళల పై సగటున రోజుకు 7 దాడులు, అఘాయిత్యాలు జరుగుతు న్నట్లు సమాచారం. జాతీయ నేర గణాంకాల సంస్థ లెక్కల ప్రకారమే రాష్ట్రంలో దళితులపై, మహిళల పై దాడులు పెరిగినట్లు సమాచారం. దళితుల పై, బీసీ, మైనార్టీల పై దాడులు చేసినా. మహిళలపై దురాగతాలకు పాల్పడినా, శిరోముండ నాలు చేసినా చర్యలుండవు. వేధింపులకు కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహత్యలు చేసుకొనే పరిస్తితులు నెలకొన్నాయి రాష్ట్రంలోఎన్నడూ లేని విధంగా జగన్ రెడ్డి పాలనలో ఆ యా వర్గాల భద్రత గాలిలో దీపంలా మారింది. ఎస్సీ,ఎస్టీల పై 500 వరకు దాడులు,సామాజిక బహిష్కరణలు జరిగితే ఆ కేసులను నీరుకార్చారు. ఏపీలో దళితుల పై 7,871 దాడులు జరిగినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు హరించివేస్తూ వారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారు. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత 1011 ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, గిరిజనులపై దాడులు కూడా పెరిగాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యురో గణాంకాలను ఇటీవల పార్లమెంట్ సాక్షిగా వెల్లడించారు. దళిత మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగినట్లు కేంద్ర హోంశాఖ ప్రకటించింది. అత్యాచారాల్లోనే కాక సెక్స్ వర్కర్లను తయారుచేసే కారా?నాగా ఏపీ ప్రథమస్థానంలో నిలిచింది. డ్రగ్స్ ,గంజాయి కేంద్రంగా మార్చి దేశంలో ప్రథమస్థానంలో నిలిచింది ఆంధ్రప్రదేశ్. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలో తనకున్న ఎకరం పొలాన్ని, ఫోర్జరీ సంతకాలతో వైసీపీ నేతలు అక్రమించుకొన్నారు. అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోక పోవటంతోఆ రైతు ఆత్మహత్య చేసుకున్నారు. రాత్రి ఎవరూ లేని సమయంలో తనకు న్యాయం జరగని, గుడుపల్లె మండల కార్యాలయంలోనే గోవిందప్ప అనే రైతు ఫ్యాన్‌కి ఉరి వేసుకుని జగన్ ఫోటోకి ఎదురుగా ఇది నీ ప్రభుత్వంలో పరిస్థితి అని చెప్తూ ఉరి వేసుకుని రైతు చనిపోవడం దారుణం. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా వున్నాడన్న అక్కసుతో విజయనగరం జిల్లా తెర్లాం మండలం ఉద్ద వోలు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బిసి వర్గానికి చెందిన ఎగిరెడ్డి కృష్ణను వైసిపి నాయకులు వాహనం తో డీ కొట్టి అత్యంత దారుణంగా హతమార్చారు. ఆయన బతికి ఉంటే గ్రామంలో పట్టు సాధించలేమని చంపేశారు. గ్రామాల్లో పట్టు సాధించేందుకు ప్రజాబలం వున్నతెలుగుదేశం నాయకులను హత్య చేస్తున్నారు వైసీపీ నాయకులు. అరాచక వాదికి అధికారం దక్కితే అరాచకమే రాజ్యమేలుతుంది. ఎంత దారుణం అంటే తన సోదరిని ఎందుకు వేదిస్తున్నారని ప్రశ్నించినందుకు 10వ తరగతి విద్యార్థిని దారుణంగా పట్టపగలు పెట్రోలు పోసి తగులబెట్టినా కనీసం ముఖ్యమంత్రి నోరు మెదపలేదు. వైసీపీ నాయకులే క్రూర మృగాలు గా మారిన ఉదంతాలు ఎన్నో. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆడపిల్ల క్షేమంగా ఇంటికి వస్తుందనే ధైర్యం లేదు. ఆడబిడ్డలకు రక్షణగా నిలవాల్సిన వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలూ ముఖ్యమంత్రి అండ చూసుకుని విచ్చల విడితనంతో బాధ్యత మరచి వ్యవహరించారు. వారిని ఆదర్శంగా తీసుకున్న వైసీపీ నేతలు మృగాళ్ల అవతారమెత్తి అఘాయిత్యాలకు ఒడిగడుతున్నారు. గుంటూరు జిల్లా పేరేచెర్లకు చెందిన చిన్నారి జీవితాన్ని వైసీపీ నాయకుడు కన్నా భూశంకర రావు చిదిమేసినా పట్టుకోని శిక్షించలేదు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళ నాగమ్మపై అత్యాచారం జరిగినా చర్యలు తీసుకోలేదు. స్వాంతత్ర్య దినోత్సవం రోజున రాష్ట్ర రాజధాని నడిబొడ్డున పట్టపగలు దళిత విద్యార్థిని రమ్య అత్యంత దారుణంగా హత్యకు గురికావటం అంటే ప్రభుత్వం మహిళల రక్షణ పట్ల ఎంత భాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుంది. గుంటూరు జిల్లా పాలడుగులో వివాహితపై గ్యాంగ్ రేప్, రాజుపాలెంలో బాలికపై అత్యాచారం, నరసరావుపేటలో డిగ్రీ విద్యార్థిని అనూష దారుణహత్య జరిగినా నిందితులపై చర్యలు తీసుకోలేదు.పల్నాడులో గిరిజన మహిళ అప్పు అడిగినందుకు వైసీపీ నాయకుడు ట్రాక్టర్ తో తొక్కించి దారుణంగా చంపేశారు. రాజమండ్రిలో మైనార్టీ బాలికను అత్యాచారం చేసి దిశ పోలీస్ స్టేషన్ ముందు పడేసినా,నెల్లూరులో దివ్యాంగు రాలిపై పని చేస్తున్న కార్యాలయంలోనే అత్యాచారం చేసినా పట్టించుకొన్న దిక్కులేదు.నంద్యాలలో అబ్దుల్ సలాం భార్య, కుమార్తెలను అత్యాచారం చేస్తామంటూ వైసీపీ నేతలు బెదిరించడంతో ఆ కుటుంబం అంతా రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నదుస్థితి.మంత్రి పేర్ని నాని అనుచరుల వేధింపులతో జయలక్ష్మి అనే ఆశా వర్కర్ ఆత్మహత్యకు పాల్పడినా చర్యలులేవు. చిత్తూరులో డాక్టర్ అనితా రాణిపై వైసీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడినా ఎలాంటి చర్యలు లేవు. రేణిగుంటలో చర్చ్ ఫాదర్ దైవ సహాయం ఓ యువతిని అత్యాచారం చేస్తే కనీసం ఫిర్యాదు కూడా తీసుకోని దుస్తితి.కృష్ణా జిల్లా తిరువూరులో గ్రామ వాలంటీర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినా చర్యలు లేవు.ఈ విధంగా ఎన్నో అఘాయిత్యాలు, ఘోరాలు,నేరాలు జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఒక్కసారి కూడా సమీక్షించక పోగా నోరు విప్పిన పాపాన పోలేదు అంటే దళిత, బడుగు, బలహీన వర్గాలపై ఎంత ప్రేమ ఉందొ అర్థం అవుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్ ఆ వర్గాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. కావునా ఏ దళితులు,ఏ బీసీలనైతే అణచివేస్తున్నారో వారే జగన్ రెడ్డి ప్రభుత్వానికి చరమ గీతం పాడబోతున్నారు.

## రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి జీవోలు: పయ్యావుల కేశవ్

**అమరావతి (చైతన్యరథం):** ఏపీ ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి జీవోలు జారీ చేస్తోందంటూ శాసనసభ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల కేశవ్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి లేఖ రాశారు. జలవనరుల (సంస్కరణలు) విభాగానికి సంబంధించి ఈ ఏడాది జూన్ 26వ తేదీన జారీ చేసిన జీవో నెంబర్ 55 ఇందుకు నిదర్శనమని పయ్యావుల తన లేఖలో పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలోని తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీఆర్ఎస్‌డీఎంపీసీఎల్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీని ఆర్థిక పరిపుష్టి కోసం ఏపీ ప్రభుత్వం ఈ ఏడాది జూన్ 26వ తేదీన జారీ చేసిన జీవో నెంబర్ 55లో.. ఏపీ జెన్కో నుండి నేరుగా నీటి చార్జీలు వసూలు చేసుకునేందుకు అనుమతించిందన్నారు. శాసనసభ కార్యకలాపాలపై తనకున్న అవగాహన మేరకు ప్రభుత్వానికి రావాల్సిన ఎలాంటి సెస్‌లు, పన్నులు, రాయల్టీ ఛార్జీలు, పన్నేతర ఆదాయాలు వంటి రాబడి ముందుగా ప్రభుత్వ సంఘటిత నిధిలో జమ అయిన తరువాతనే ప్రభుత్వం వాటిని ఇతర అవసరాలకు మళ్లించాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ అలాంటిదేమీ లేకుండా నేరుగా నీటి చార్జీలు ఏపీఆర్ఎస్‌డీఎంపీసీఎల్ వసూలు చేసుకునేలా జీవో ఇచ్చిందన్నారు. ఇది రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘన తప్ప మరొకటి కాదని కేశవ్ పేర్కొన్నారు.

చైతన్యరథం

# కేంద్ర పథకానికి బులుగు రంగు

- జగన్ మరో బడాయి బటన్ నొక్కుడు
- కేంద్ర పథకానికి సైతం బులుగు రంగు
- పీఎం స్వనిధిని "తోడు"గా మార్చేసిన వైనం
- నేటి లబ్ధిదారుల్లో కేంద్ర లబ్ధిదారులే 4.80 లక్షలు
- టీడీపీ హయాంలోనే చిరువ్యాపారులకు ఎక్కువ సాయం
- సాయం మూరెడు.. ప్రచారం బారెడు




బటన్ నొక్కడం మాత్రమే నా బాధ్యత అని ఇప్పటికే పలుమార్లు చెప్పిన జగన్‌రెడ్డి... తోడు పథకంలోనూ అదే స్థాయి బటన్ నొక్కుడు బడాయికి తెరలేపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పీఎం స్వనిధి పథకం ద్వారా అందించే స్వయం ఉపాధి రుణాలను "తోడు" అనే బులుగు రంగు ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చిరువ్యాపారులకు రూ.20 లక్షల వరకు రుణాలిచ్చి, స్వయం ఉపాధికి అండగా నిలిస్తే.. జగన్ కేవలం రూ. 10 వేలు ఇస్తూ 20 కోట్ల రూపాయల మేర ప్రచారం చేసుకుంటున్నారు. 5.10 లక్షల మంది తోడు పథకం లబ్ధిదారుల్లో.. కేంద్రం లబ్ధిదారులు ఏకంగా 4.80 లక్షలు. అంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున వడ్డీ భారం భరించేది కేవలం 30వేల మందికి మాత్రమే.

పావలా కోడికి ముప్పావలా మసాలా అన్నట్లు వడ్డీ కింద రూ.11.03 కోట్లు చెల్లిస్తూ, ప్రచారానికి, ప్రకటనలకు దాదాపు రూ.20 కోట్లు ఖర్చు చేయడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి తన ప్రచార పిచ్చితో ప్రజల సొమ్మును సాక్షికి ధారాదత్తం చేస్తున్నారు. సొంత పత్రికకు కోట్లలో లాభాలు చేకూర్చడం కోసం ప్రకటనలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఫిర్యాదులుంటే 1902 నెంబర్‌కు ఫోన్ చేయమనే ప్రచారం తప్పించి, ఆ కాల్ సెంటర్ పనితీరుపై ఒక్కసారి కూడా సమీక్షించిన దాఖలాలు లేవు. ఆ నెంబర్‌కు ఫోన్ చేస్తే కనీసం పట్టించుకునే నాథుడే ఉండటం లేదు. ఇక వడ్డీ విషయంలో తనకు సంబంధం లేదంటూ చిరువ్యాపారుల జుట్టు బ్యాంకుల చేతికి అప్పగించేశారు.

బ్యాంకుల నుండి ప్రజలకు ఇచ్చే రుణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇవ్వాలి. కానీ... హామీ ఇవ్వకుండా తప్పించుకుని, కేంద్ర ప్రభుత్వం వడ్డీ సొమ్ము చెల్లిస్తే... దాన్ని తన ఖాతాలో వేసుకోవడం గమనార్హం.

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్వనిధి పేరుతో వీధి వ్యాపారులకు ఇచ్చే రూ.10వేల రుణానికి సంబంధించి బ్యాంకులు ఆమోదించే ప్రతి దరఖాస్తుకూ స్వయంగా పూచీ ఉంటోంది. కాని కేంద్రం పీఎం స్వనిధి పథకాన్ని ప్రకటించడానికి ముందే 'తోడు' కార్యక్రమాన్ని ప్రకటించిన జగన్ రెడ్డి... రాష్ట్ర ప్రభుత్వం నుండి రూపాయి కూడా చెల్లించకుండా... కేంద్రం ఇచ్చే సొమ్మును మాత్రమే బదిలీ చేస్తున్నారు. ఈ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇవ్వకపోవడంపై రిజర్వు బ్యాంకుకు ఫిర్యాదు చేస్తే తోడుకు రుణాలిచ్చే అవకాశమే లేదనే వాదన కూడా వినిపిస్తోంది.

చిరు వ్యాపారులకు రుణాలిస్తున్నారని ప్రకటిస్తూ వలంటీర్లు అనర్హులతో సైతం దరఖాస్తులు పెట్టిస్తున్నారు. అందులోనూ వైసీపీ కార్యకర్తలే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాలకు ఒకేసారి దరఖాస్తు చేసుకుంటున్న ఘటనలూ వెలుగులోకి వస్తున్నాయి.

### వీధి వ్యాపారులకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం

వీధి వ్యాపారులకు రక్షణ కల్పించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం 2016లోనే జీవో నెం.151 తెచ్చింది. రాష్ట్రంలోని ప్రతి వీధి వ్యాపారికి ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చింది. పట్టణాల్లోని వ్యాపారులకు బ్యాంకుల ద్వారా ప్రత్యేక క్రెడిట్ కార్డులు అందజేసి, రోజు వారీ వ్యాపార అవసరాలకు అండగా నిలిచేలా చర్యలు తీసుకున్నారు. స్వయం ఉపాధి కలిగిన వారు వ్యాపార విస్తరణ కోసం ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే గతంలోనే కేవలం 7శాతం వడ్డీతో గరిష్టంగా రూ.20 లక్షల వరకు రుణాలిచ్చిన ఘనత టీడీపీదే. కానీ, జగన్ రెడ్డి కొత్తగా చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం స్వనిధి రుణాల లబ్ధిదారులు కూడా తక్కువ జనాభా ఉన్న తెలంగాణ వంటి రాష్ట్రాల్లో సుమారు 6.52 లక్షల మందికి అందిస్తే... జగన్ రెడ్డి మాత్రం కేంద్రం ఇచ్చే వాటిని తన ఖాతాలో చూపుకుంటున్నాడు. ఈశాన్య రాష్ట్రాల కంటే కూడా ఏపీలో తక్కువ మందికి రుణ సదుపాయం కల్పిస్తున్న జగన్ రెడ్డి, తన పేరు పెట్టుకోవడంపై పెట్టిన శ్రద్ధ... అర్హులకు పథకం అందించడంపై పెట్టటంలేదు. కేంద్ర ప్రభుత్వ విధానం ప్రకారం రుణం తీసుకున్న వారికి వ్యాపార అవసరాల విస్తరణకు అవసరమైన సలహాలు, సూచనలు కూడా అందించి తోడుగా నిలవాలి. అయిన జగన్ రెడ్డి రుణ సదుపాయాన్ని కేవలం రూ.10 వేలకు కుదించి, వ్యాపార విస్తరణకు అవసరమయ్యే సలహాలు, సూచనల వంటి అంశాలన్నింటినీ రద్దు చేశారు. జగన్ రెడ్డి బటన్ నొక్కినా గానీ, ఆ సొమ్ములు బ్యాంకులు మంజూరు చేస్తేనే విడుదల అవుతాయనే పచ్చి నిజాన్ని దాచిపెట్టి ప్రజల్ని మోసం చేస్తున్నారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.20 లక్షల వరకు రుణాలిచ్చి, స్వయం ఉపాధికి అండగా నిలిస్తే.. రూ.10 వేలు ఇచ్చి, దానికి రూ.20 కోట్లతో ప్రచారం చేసుకుంటూ తన ప్రచార పిచ్చి చాటుకుంటున్నారు. చేతి వృత్తులపై ఆధారపడిన వారికి అండగా నిలవడమంటే.. అన్ని సబ్సిడీలు ఎత్తేసి చేతి వృత్తుల వారి చేతులు విరగ్గొట్టి... బటన్ నొక్కి చిల్లర విదల్చడం కాదు.. తోడు అంటూ తలా తోకా లేని విధానాలతో తిమ్మిని బమ్మిని చేస్తూ దగా చేస్తున్నారు.

# అన్నగారి విగ్రహంలో మీ భాగస్వామ్యం కావాలి : టి.డి. జనార్దన్





అమెరికా (చైతన్యరథం): నందమూరి ఎన్.టి.రామారావు కీర్తి ఆ చంద్రతారార్కం ఉండాలనే సంకల్పతోనే మా కమిటీ నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను తలపెట్టిందని ఎన్ .టి .ఆర్ ప్రసంగాలను రెండు సంపుటాలుగా... అన్నగారి వ్యక్తిత్వం పై శకపురుషుడు అన్న ప్రత్యేక సంచికను వెలువరించామని టి.డి.జనార్దన్ తెలిపారు. ఎన్.టి.ఆర్.శతాబ్ది వేడుకలను లాస్ ఏంజిల్స్‌లో అభిమానులు ఏర్పాటు చేశారు. ఎన్.టి.ఆర్. సెంటినరీ సెలెబ్రేషన్స్ కమిటీ చైర్మన్ టి .డి. జనార్దన్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు ఎంతో మంది శతాబ్ది ఉత్సవాలు జరిగాయి. కానీ ప్రపంచ వ్యాప్తంగా ఇంత ఘనంగా ఎవరికీ జరగలేదని చెప్పవచ్చు. ఆ క్రెడిట్ అన్నగారికి మాత్రమే దక్కినదని జనార్దన్ చెప్పారు. ఎన్.టి.ఆర్. సినిమా జీవిత తొలి రోజుల్లోనే ప్రజల కష్టాలు, కన్నీళ్లు తుడిచారని, ప్రజా సేవే పరమార్ధంగా భావించారని, ఆసేవా గుణమే అన్నగారిని రాజకీయాల్లోనకి వచ్చేలా చేసిందని జనార్దన్ తెలిపారు. ముఖ్యమంత్రిగా ఆయన నిరంతరం ప్రజల కోసమే శ్రమించారని, ఆయన కుటుంబం కన్నా ప్రజలే మిన్నగా భావించిన మానవతావాదని ఆయన అన్నారు. హైద్రాబాద్ లో అన్నగారి 100 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పాలనే ఉద్దేశ్యంతోనే అమెరికా వచ్చానని, ఆ మహత్ కార్యక్రమంలో మీరు భాగస్వాములు కావాలని జనార్దన్ పిలుపునిచ్చారు. ఎన్.టి.ఆర్ శతాబ్ది వేడుకల్లో భాగంగా లాస్ ఏంజిల్ లో వున్న తెలుగు బాల బాలికలు ప్రదర్శించిన నృత్యాలు ఎంతో బాగున్నాయని, తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలు మర్చిపోకుండా మీ పిల్లలకు వాటి ప్రాముఖ్యం తెలియజేయడం ఆనందాన్ని కలిగిస్తుందని తెలుగు కుటుంబాలను జనార్దన్ అభినందించారు. ఎన్.టి.ఆర్. శతాబ్ది వేడుకలకు తెలుగు కుటుంబాలు తరలి వచ్చాయి. వెయ్యి మంది సామర్థ్యం వున్న ఆడిటోరియంలో 1350 మంది రావడం అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. కార్యక్రమానికి ముందు శరత్ కామినేని ఇంట్లో కొలువైన అన్నగారి విగ్రహాన్ని దర్శించిన జనార్దన్, అట్లూరి అశ్విన్, పుష్ప గుచ్ఛాలను ఉంచి నివాళులు అర్పించారు.

# పోలీస్ శాఖలో కులవివక్షను పెంచి పోషిస్తున్న అధికారపార్టీ

- పోస్టింగుల్లో ఒక్క సామాజికవర్గానికే ప్రాధాన్యత
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత లేని పోస్టులు
- జగన్ ప్రైవేటు సైన్యంలా పోలీసు వ్యవస్థ
- పోస్టింగులు, ప్రాధాన్యతలపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని అధికార వైసీపీ పోలీసు డిపార్ట్‌మెంట్‌లో కులవివక్షను పెంచి పోషిస్తోందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో రామయ్య మాట్లాడుతూ....రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పోలీసుశాఖ ఉనికిని కోల్పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థ చట్టపరంగా వ్యవహరించడం లేదన్నారు. దీనికి కారణం జగన్మోహన్ రెడ్డి పాలన, అధికార పార్టీకి పోలీసు వ్యవస్థ వత్తాసు పలకడమేనని తేల్చిచెప్పారు. గతంలో ఎన్నడూ ఇంత దిగజారిన పరిస్థితులు పోలీసుశాఖలో కనిపించలేదన్నారు. అధికారపార్టీ పోలీసు శాఖను తన గుప్పిట్లో పెట్టుకుందని, అధికారపార్టీ చేతులో బందీగా పోలీసుశాఖ మారిందని విరుచుకుపడ్డారు. పోలీసు శాఖలో అధికారపార్టీ కులవివక్షను చొప్పించింది. ఒకే కులానికి ప్రధానమైన స్థానాల్లో పోస్టింగులు.. మిగిలిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధికారులకు ప్రాధాన్యత లేని పోస్టింగులు ఇస్తున్నారు. 10మందికి పోస్టింగులు ఇస్తే 9మంది అధికార పార్టీకి నచ్చిన వాళ్లకే పోస్టులు ఉంటున్నాయి. 3రోజుల క్రితం అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సంఘాలు డీఐజీ అమ్మిరెడ్డిని కలిసి పోస్టింగులు అన్నీ రెడ్డి కులానికే ఇస్తున్నారు, ఎస్సీ, ఎస్టీలను ప్రాధాన్యత లేని పోస్టుల్లో పెడుతున్నారు అని విన్నవిస్తే, ఈ విషయంపై డీఐజీ ఎవరికీ అర్థంకాని రీతిలో వివరణ ఇచ్చి తప్పించుకున్నారని వర్ల విమర్శించారు.

### అధికారపార్టీ ప్రైవేటు సైన్యంలా పోలీసు వ్యవస్థ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, అధికార పార్టీకి పోలీసుశాఖ సైన్యంలా వ్యవహరిస్తున్న మాట నిజం కాదా? కిందిస్థాయి అధికారులు డీఐజీ, ఎస్పీ మాట వింటున్నారా, అధికార పార్టీ నేతల మాట వింటున్నారా? దీనిపై డీజీపీ సమాధానం చెప్పగలరా? మీ మాటే వింటున్నారని చెప్పగలరా? పాలకులు శాసిస్తున్నారు..పోలీసులు పాటిస్తున్నారని వర్ల రామయ్య అన్నారు.

### రౌడీలకు పోలీసులు భయపడే పరిస్థితులు వచ్చాయి

చట్టం, ఐపీసీ, సీఆర్పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, ఏపీ పోలీస్ మాన్యువల్ ఏవీ పోలీసులు పాటించడం లేదు. గతంలో పోలీసులను చూసి అసాంఘిక శక్తులు, నిందితులు వణికేవారు. పోలీసు లాఠీ అధికార పార్టీ చేతిలోకి వెళ్లడంతో నేరస్తులు, నిందితులు పేట్రేగిపోతున్నారు. అధికారపార్టీ నాయకులను పోలీసులు గడ్డం పట్టుకుని బ్రతిమాలడం.. ప్రతిపక్షం నాయకులను జుట్టుపట్టి లాగడం, ఈడ్చి ఈడ్చి తన్నడం. చట్టాల పట్ల ఇదేనా పోలీసుల చిత్త శుద్ధి? ఈ వివక్ష ఏంటి? అధికారపార్టీ నేతలు ధర్నా లు చేస్తే బెయిలబుల్ కేసులు..ప్రతిపక్షాల మీద నాన్ బెయిలబుల్ కేసులుపెట్టి, జ్యుడీషియల్ కస్టడీకి పంపుతున్నారు. పోలీసుశాఖ తమ డ్యూటీని నిబద్ధత తో చేయడం లేదు. అధికారపార్టీ ప్రైవేటు సైన్యంలా పనిచేస్తున్నారని చెప్పడానికి బాధగా ఉందని వర్ల అన్నారు.



### పోలీసు అధికారుల సంఘం నిర్వీర్యం

పోలీసు అధికారుల సంక్షేమ సంఘం నిర్వీర్యం అయిపోయింది. వర్ల రామయ్య, అయ్యన్నపాత్రుడు మీదకు మాత్రం సంఘం నేతలు ఎగిరెగిరి పడతారు. గతంలో పోలీసు అధికారుల సంఘంలోని ఓ నాయకురాలు ఎగిరెగిరి పడి నేడు జైలులో ఉన్నారు. పోలీసులు ఇంత స్థాయిలో బానిసత్వం చేయడం, జీ హుజూర్ అనేలా చేయడం గతంలో లేవు.

### దళిత ఎస్సైపై రౌడీ దాడిచేస్తే చర్యలు శూన్యం

సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో దళిత ఎస్సై రవిబాబుపై అధికార పార్టీకి చెందిన రౌడీ చిందులు తొక్కి, తిరగబడి కొట్టాడు. అయినా ఆ రౌడీని అరెస్టు చేసే పరిస్థితి లేదు. ఈ రౌడీని అరెస్టు చేయవద్దంటూ ఉన్నతస్థాయి అధికారులు ఫోన్లు చేసి సూళ్లూరుపేట పోలీసులను ఆదేశించారు. తమ సిబ్బంది ముందు రౌడీ చేతిలో తన్నులు తిన్న దళిత ఆఫీసర్ ఉన్నతాధికారుల ఒత్తిడికి లొంగి తనను కొట్టిన రౌడీని వదిలిపెట్టాల్సి వచ్చింది.

### చట్టబద్ధంగా పనిచేస్తున్నామని చెప్పగలరా

పోలీసు వ్యవస్థను చట్టబద్ధంగా నడిపిస్తున్నామని చెప్పే ధైర్యం ఉందా డీజీపీ? ఎన్.ఆర్.ఐ లు ఈ ఏపీ మాకొద్దు అని పెనమలూరు నుండి పారిపోయారు. దీనిపై పోలీసులు ఏం సమాధానం చెబుతారు? పోలీసు వ్యవస్థ ఉన్నట్టా? తాడిపత్రిలో డీఎస్పీ చైతన్య పోలీసులా వ్యవహరించాడా? మాచర్ల సీఐ భక్తవత్సలరెడ్డి పరిస్థితి ఏంటి? అధికారపార్టీకి బానిసత్వం వహించలేదా? ప్రస్తుతం అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డి, పూర్వపు సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ లు ఏ విధంగా వ్యవహరించారని వర్ల ప్రశ్నించారు.

### ఐపీసీ ని పక్కన బెట్టి జేపీసీని అమలు చేస్తున్నారా?

ఏపీలో ఇండియన్ పీనల్ కోడ్ అమలు చేస్తున్నారా? జగన్ పీనల్ కోడ్ అమలు చేస్తున్నారా? క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ అమలు చేస్తున్నారా? జగన్ ప్రొసీజర్ కోడ్ అమలు చేస్తున్నారా? ఏపీ పోలీస్ మాన్యువల్ అమలు చేస్తున్నారా? జగన్ ఓన్ మన్యువల్ అమలు చేస్తున్నారా అనే ప్రశ్నకు డీజీపీ సమాధానం చెప్పగలరా? జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాలు, మహిళలు ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేక భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. సోషల్ మీడియాలో గుర్రం పాటి, సజ్జల కొడుకు మహిళలపై ఏవిధంగా దాడి చేస్తున్నారు? కడుపు మండిన మహిళలు చెప్పులు చేత పట్టుకుని తిరగబడాల్సిన పరిస్థితి వచ్చింది. పోలీసులు చేయాల్సిన పనిని మహిళలు చేస్తే పోలీసులు సిగ్గుపడాల్సింది పోయి తిరగబడిన మహిళలపై కేసులు పెట్టడం ఏమిటని వర్ల అడిగారు.

### హైకోర్టు జడ్జిలపై పోస్టులు పెట్టినవారిపై చర్యలేవి డీజీపీ?:

వైసీపీ సోషల్ మీడియా పోస్టులపై ఒక్క కేసు అయినా పెట్టారా? ఏపీ పోలీసులు సమాధానం చెప్పగలరా? టీడీపీ పోస్టులుపై మాత్రమే కేసులు పెట్టడం ఏంటి? హైకోర్టు జడ్జిలను కూడా వైసీపీ సోషల్ మీడియాలో తిడితే ఏపీ పోలీసులు నిందితులను పట్టుకోలేకపోయింది. సీఐడీ కూడా ఈ కేసును తేల్చలేక పారిపోయింది. దీనికి కారణం ఎవరు డీజీపీ? నిందితులంటే మీకు ఎందుకు అంత ప్రేమ? ఏపీ పోలీసుల పనితీరుపై హైకోర్ట జడ్జిలు కూడా విస్మయం వ్యక్తం చేసే పరిస్థితిని తెచ్చారని వర్ల అన్నారు.

### పోలీసు పోస్టింగులపై శ్వేతపత్రం ఇవ్వగలరా

పోలీసు అధికారుల పోస్టింగులు మీద శ్వేతపత్రం ఇవ్వగలరా డీజీపీ? ప్రతిపక్షపార్టీ పోలీసు పోస్టింగులపై చేసిన ఆరోపణలు అసత్యం అంటూ శ్వేతపత్రం ఇవ్వగలరా? పోలీసులకు సమర్థత, సామర్థ్యం చూసి పోస్టింగులు ఇస్తారా? కులాలు చూసి పోస్టింగులు ఇస్తారా? ఏ ప్రాతిపదికన పోస్టింగులు ఇస్తున్నారు డీజీపీ? ప్రధానమైన పోస్టింగుల్లో రెడ్లు ఎంతమంది? మిగిలిన కులాలు ఎంత మంది? వీఆర్ లో, సస్పెన్షన్ లో ఎంతమంది రెడ్డి అధికారులు ఉన్నారు? ఎంత మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారు? వీటిపై శ్వేతపత్రం ఇవ్వగలరా? రెడ్లు ఎలాంటి తప్పులు చేసినా పోస్టింగులు ఇవ్వడం, మిగిలిన కులాలకు చెందిన అధికారులపై చర్యలు తీసుకోవడం తగునా అని వర్ల ప్రశ్నించారు.

పోస్టింగులకు చెందిన ప్రతి కేసు వివరాలను మీడియా ముందు ప్రస్తావిస్తే పోలీసుశాఖ పరువుపోతుంది. కులాన్ని చూసి పోస్టింగులు ఇవ్వొద్దు.. కేవలం పని సామర్థ్యాన్ని చూసి పోస్టింగులు ఇవ్వాలని కోరుతున్నాం. డీజీపీ స్థాయిలో ఉండి తన ఉనికిని, పోస్టును కాపాడుకోవడానికి రాజకీయ నాయకుల వద్దకు వెళ్లడం నిజమేనా.. ఇలా చేయొచ్చా? పోలీసు వ్యవస్థ ఇంత దిగజారిపోవడం దారుణమన్నారు.

### అధికారంలోకి వచ్చిన మొదటిరోజే తప్పుడు కేసులపై కమిషన్

జగన్మోహన్ రెడ్డి అవినీతి, అసమర్థత, ప్రజావ్యతిరేక నిర్ణయాలను రాష్ట్ర ప్రజలు గమనించారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది మేమే. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే వైసీపీ పాలనలో పెట్టిన కేసులపై కమిషన్ వేస్తాం. అధికార పార్టీకి అనుకూలంగా పెట్టిన ప్రతి కేసును నిగ్గు తేలుస్తాం. తప్పు చేసిన ఏ పోలీసు అధికారినీ వదిలే ప్రసక్తే లేదు అని హెచ్చరిస్తున్నా. పోలీసులు చట్టబద్ధంగా, చట్టాలకు అనుగుణంగా మాత్రమే పని చేయాలని హైకోర్టు ద్వారా చెప్పించడానికి హైకోర్టులో రిట్ పిటిషన్ వేద్దామని మా పార్టీ అధినేతను అడిగితే పోలీసుశాఖ పరువుపోతుంది, వద్దు అని అడ్డుకున్నారు. ఒకే కులానికి పట్టం కట్టడం, మిగిలిన కులాలను ఎలా ఇబ్బంది పెడుతున్నారో చెప్పడమే మా ఉద్దేశం. పోలీసు శాఖలో కులవివక్ష లేదని చెప్పేందుకు పోలీసుశాఖ నుండి డీజీపీ శ్వేతపత్రం విడుదల చేయాలని టీడీపీ డిమాండ్ చేస్తోందని వర్ల స్పష్టం చేశారు.

### డీజీపీకి లేఖ

తిరుపతి జిల్లా, సూళ్లురుపేటలో సునీల్ రెడ్డి అనే రౌడీ షీటర్ విధినిర్వహణలో ఉన్న దళిత ఎస్.ఐ రవిబాబుపై దాడి చేసిన సంఘటనకు సంబంధించి రాష్ట్ర డీజీపీకి వర్ల రామయ్య లేఖ రాశారు. జూలై 16న కౌన్సిల్ ఇచ్చేందుకు రౌడీ షీటర్లు స్టేషన్‌లో హాజరు కావాలని ఎస్.ఐ రవిబాబు సమన్లు జారీ చేశారు. వైసీపీకి చెందిన మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యుడైన సునీల్ రెడ్డి అనే రౌడీ షీటర్ స్టేషన్ కు వచ్చాడు. స్టేషన్ కు వచ్చి రాగానే నాకు సమన్లు ఇస్తావా అంటూ ఆగ్రహంతో పోలీసు స్టాఫ్ ముందే ఎస్.ఐ రవిబాబుపై దాడి చేసి కొట్టాడు. విధినిర్వహణలో ఉన్న దళిత పోలీసు అధికారిపై దాడి చేసిన రౌడీ షీటర్ సునీల్ ను వెంటనే అరెస్టు చేయాలని వర్ల తన లేఖలో కోరారు.

చైతన్యరథం

# ఓట్ల తొలగింపు, దొంగఓట్లపై టీడీపీ క్షేత్రస్థాయి పోరాటం

- 21 నుంచి బీ.ఎల్.వోలతో ఇంటింటికీవెళ్లి ఓటరు జాబితాల పరిశీలన
- దొంగఓట్లు, అధికార దుర్వినియోగం, డబ్బుతో ఎన్నికల్లో గెలవాలన్నదే జగన్ ఆలోచన
- మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్ప



అమరావతి (చైతన్యరథం): ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కుని కొందరు అవినీతిపరులైన రాజకీయ నేతలు, తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం విచ్ఛిన్నం చేస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్ప విమర్శించారు. ఓటు అనే ఆయుధంతో ప్రజలు ఎక్కడ తమ దుర్మార్గపు, దుష్ట పాలనకు చరమగీతం పాడతారోనన్న భయంతో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం లక్షలాది ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించిందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కుతో ఎక్కడ తనకు, తన ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెడతారోనన్న భయం ముఖ్యమంత్రిని, ఆయన ప్రభుత్వాన్ని వెంటాడుతోంది. ఆ భయంతోనే టీడీపీ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను అన్యాయంగా తొలగిస్తున్నారు. తెలుగుదేశంపార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాల్లోనే ఓట్ల తొలగింపు, దొంగఓట్ల చేర్పు అనే తంతు నిర్విరామంగా, నిర్భయంగా సాగుతోంది. అలానే జనసేన పార్టీకి పట్టున్న నియోజకవర్గాలపై కూడా అధికారపార్టీ దృష్టిపెట్టిందన్నారు.

### టీడీపీ క్షేత్రస్థాయిలో పోరాడుతుంది

తెలుగుదేశం పార్టీ బలంగాఉన్న నియోజకవర్గాలైన ఉరవకొండ, విశాఖపట్నం తూర్పు నియోజకవర్గాల్లో దాదాపు 50వేల ఓట్ల వరకు తొలగించారు. మొత్తంగా రాష్ట్రంలో 30లక్షల ఓట్లు లేపేయడానికి జగన్ ప్రభుత్వం సిద్ధమైంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం సహా, అనేక నియోజకవర్గాల్లో దొంగ ఓట్లుచేర్పించడం ఎక్కువైంది. అధికారులు, వాలంటీర్ల అండదండలతో వైసీపీనేతలు తప్పుడు చిరునామాలతో ఒకే డోర్ నెంబర్ తో వందలు, వేల సంఖ్యలో దొంగఓట్లు చేరుస్తున్నారు. దొంగఓట్లు తీసేయడం, తొలగించిన నిజమైన ఓట్లను తిరిగి చేర్చాల్సిన బాధ్యత బీ.ఎల్.వో.లపై ఉన్నా, వారు వాలంటీర్లు, అధికారపార్టీ నేతలు, కార్యకర్తలు చెప్పిన విధంగానే నడుచుకుంటున్నారు. వాలంటీర్ల ప్రమేయంతోనే ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం.. గ్రామస్థాయిలో ఓటరు జాబితాలను పరిశీలించి, అవకతవకలు సరిదిద్దాలని, బీ.ఎల్.వో.లను ఆదేశించింది. బీ.ఎల్.వో. లు తమ పరిశీలనలో నిక్కచ్చిగా, నిష్పక్షపాతంతో వ్యవహరించి, అర్హులైన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కోరుతున్నాం. బీ.ఎల్.వోల వెంట టీడీపీ నేతలు, కార్య కర్తలు కూడా ఉండి, ఓటర్లజాబితాలో జరిగే అవకతవకల్నిసరిదిద్దాలని పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, వైసీపీ నేతల కుయుక్తుల్ని తిప్పికొట్టాలని సూచించారు. చంద్రబాబు ఆదేశాలతో 21వతేదీ నుంచి టీడీపీ కార్యకర్తలు నేతలు బీ.ఎల్.వో లతోపాటు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లనున్నారని చిన రాజప్ప చెప్పారు. బీ.ఎల్.వో లకు పార్టీ సహాయ సహకారాలు అందిస్తాం గానీ, వాలంటీర్లకు సహకరించం. వాలంటీర్ వ్యవస్థ పూర్తిగా అధికారపార్టీకి గులాంగిరీ చేస్తోందన్నారు.

### ప్రజల సమాచారం దుర్వినియోగంపై ముఖ్యమంత్రి స్పందించడంలేదు

ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని వివిధ కారణాలు చెప్పి వాలంటీర్లద్వారా సేకరించిన జగన్ ప్రభుత్వం దాన్ని ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టింది. ప్రభుత్వతీరుతో ప్రజలంతా భయపడిపోతున్నారు. తమ వ్యక్తిగత వివరాలు ఇతరుల చేతుల్లోకి వెళ్లడంపై వారు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ప్రజల సమాచారం దుర్వినియోగమయ్యే అవకాశమున్నా ముఖ్యమంత్రి ఏమాత్రం చలించడంలేదు. ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజల మద్ధతుతో గెలవాలన్న ఆలోచన జగన్‌కు లేదు కాబట్టే, ఓట్లు తొలగించడం, సమాచార దుర్వినియోగంతో వచ్చేఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థపాలన, ప్రజాగ్రహానికి భయపడే వైసీపీలో కుమ్ములాటలు, కొట్లాటలు తారాస్థాయికి చేరాయి. చాలా నియోజకవర్గాల్లో అధికారపార్టీ నేతలు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి బాహాటంగానే ఎమ్మెల్యేలు, మంత్రుల్ని విమర్శిస్తున్నారు. నాయకులు, కార్యకర్తలు కొట్టుకుంటున్నా, జగన్మోహన్ రెడ్డి ఎక్కడా వాటి గురించి పట్టించు కోవడంలేదు. దొంగఓట్లతో, అధికార దుర్వినియోగంతో, డబ్బుతో వచ్చేఎన్నికల్లో గెలవొచ్చన్న ధీమాలో ముఖ్యమంత్రి ఉన్నారని చినరాజప్ప స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి సొంతజిల్లాలో పెచ్చుమీరిన భూకబ్జాలు, దందాలు

- జగన్మోహన్ రెడ్డి అండతో మూడు దందాలు, ఆరు ప్లాట్లుగా అక్రమ లేఅవుట్ల వ్యాపారం
- అధికారపార్టీ నేతల అక్రమాలు ముఖ్యమంత్రికి తెలియదనుకోవడం పిచ్చితనమే
- టీడీపీ ప్రభుత్వం రాగానే అక్రమ లేవుట్లతో భూములు కోల్పోయిన పేదలకు న్యాయంచేస్తాం
- అడ్డగోలుగా సహకరిస్తున్న అధికార యంత్రాంగం ఆటకట్టిస్తాం
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సొంతజిల్లాలో ప్రజల మాన, ప్రాణాలతో పాటు, వారి ఆస్తులు, భూములు, ప్రభుత్వభూములకు కూడా రక్షణ కరువైందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి అవేదన వ్యక్తంచేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు సహా కిందిస్థాయి అధికార పార్టీ నేతల అండదండలతో యథేచ్ఛగా ఉమ్మడి కడప జిల్లాలో దోపిడీలు, కబ్జాలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వాధికారులు, పోలీసులు తమ బాధ్యతలు విస్మరించి అధికారపార్టీ నేతలకు వంతపాడటం బాధాకరమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కడపనగరంలో నడిరోడ్డుమీద వైసీపీ నేతను సొంతపార్టీ కార్యకర్తలు పట్టపగలు హత్య చేశారు. భూ లావాదేవీలు, పంపకాల్లో తేడాలు వచ్చే శ్రీనివాసరెడ్డి అనే వైసీపీ నేతను దారుణంగా చంపేశారు. దళితుల అధీనంలోని భూముల్ని కూడా అధికారపార్టీ భూ బకాసురులు వదలడం లేదు. అధికారపార్టీ భూ దందాలపై నిలదీస్తున్నాడన్న అక్కసు తోనే గతంలో పొద్దుటూరులో నందం సుబ్బయ్యను కిరాతకంగా హత్యచేశారు. ముఖ్యమంత్రి ఇలాఖాలో భూకబ్జాలు, అక్రమణలు, లేఅవుట్ల వ్యాపారం మూడు భూదందాలు.. ఆరు ప్లాట్ల అమ్మకాలు అన్నట్టు సాగుతోందని శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

మంత్రి అనుచరులే మినిస్టర్స్ కాలనీ పేరుతో అక్రమ లేవుట్ వేశారు. దళితులు, బడుగు, బలహీన వర్గాల భూముల్ని వైసీపీ నేతలు యథేచ్ఛగా ఆక్రమిం చేస్తున్నారు. అక్రమ లేఅవుట ్లపేరుతో పేదల్ని బెదిరించి, పోలీసుల సహాకారంతో పంచాయితీలు పెట్టడం నిత్యకృత్యమైంది. కడప నగరంలో ఈ నాలుగేళ్లలో ఎన్ని లేఅవుట్లకు ప్రభుత్వం అనుమతించి ందనే వివరాలు అడిగితే, సాయిమిత్ర డెవలపర్స్ అనే ఒకేఒక్క లే అవుట్‌కు అనుమతిచ్చినట్టు చెప్పారు. కానీ కడప నగరం, దాని చుట్టుపక్కల కుప్పల కొద్దీ లేఅవు ట్లు పుట్టుకొచ్చాయి. మినిస్టర్స్ కాలనీ పేరుతో మంత్రి అంజాద్ బాషా అను చరులు ఒక కాలనీలో అక్రమ లేఅవుట్ వేశారు. ఆ లేఅవుట్‌కు ఆనుకొని ప్రభుత్వ భూ ములున్నాయి. వాటిని లేఅవుట్లో కలిపేసి అమ్మే యాలని వైసీపీకార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు, వైసీపీ నేతలు, కార్యకర్తలు వేసిన అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దని ప్రజల్ని కోరుతున్నాం. కష్టపడి సంపా దించిన సొమ్ముని అక్రమార్కుల మాటలు నమ్మి, నీళ్లపాలు చేసుకోవద్దని సూచిస్తు న్నాం. పేదప్రజల్ని వంచించి ఎలాగోలా అక్రమ లేఅవుట్లను అమ్మేయాలనే ఆలోచనలో ఉన్నారు. వైసీపీనేతలు, ఎమ్మెల్యేలు, మంత్రుల మాటలు, వారి విషప్రచారం నమ్మి నష్టపోవద్దని కోరుతున్నాం. స్థానిక వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల ప్రోద్భలంతో జరిగే భూకబ్జాలు, దారుణాలపై టీడీపీ ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

### టీడీపీ ప్రభుత్వం రాగానే ఆటకట్టిస్తాం

ముఖ్యమంత్రి కడప జిల్లాకు వచ్చినా కూడా సొంత జిల్లాలో జరిగే భూకబ్జాలు, దందాలపై ఎలాం టి చర్యలు తీసుకోలేదు. సొంతపార్టీవారి భూదం దాలు, కబ్జాలు తెలిసే జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి తనపార్టీవారిని వదిలేసినా, టీడీపీ ప్రభుత్వం రాగానే అసలుదొంగల ఆటకట్టిస్తాం. భూకబ్జాలు, దోపిడీలతో చెలరేగి పోతున్న అధికారపార్టీ నేతలతోపాటు, వారికి సహకరించిన అధికార యంత్రాంగంపై కూడా కఠినచర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఒక కమిషన్ వేసి, నిజానిజాలు నిగ్గుతేల్చి, భూములు కోల్పోయినవారికి న్యాయం చేస్తాం. కడప జిల్లాలో మరుగునపడి పోయిన ఫ్యాక్షన్‌ను మరలా జగన్మోహన్ రెడ్డి మొదలెట్టారు. హత్యారాజకీయాలతో ప్రజల్ని భయపెట్టి, బెదిరించి వారి ఆస్తులు, భూములు లాక్కొ ని, ప్లాట్లుగా మార్చేసి అమ్మేసుకుంటున్నారు. అనుమ తులు లేకుండా లేఅవుట్లు వేసి, అమాయ కులైన పేదలకు వాటిని అంటగట్టి సొమ్ము చేసుకునే పనిలో అధికారపార్టీ నిమగ్నమైంది. ఈ వ్యవహార మంతా ముఖ్యమంత్రికి తెలియకుండా జరుగుతుందంటే ఎవరూ నమ్మరని శ్రీనివాసులు రెడ్డి స్పష్టంచేశారు.

# వైసీపీ పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయి

**అమరావతి (చైతన్యరథం):**

**వైసీపీ నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయని టీడీపీ మినీ మ్యానిఫెస్టోతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని టీడీపీ నేతలు అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా చైతన్య యాత్ర పేరుతో రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. మంగళవారం టీడీపీ నేతలు చేపట్టిన బస్సు యాత్ర వివరాలు ఈ విధంగా ఉన్నాయి.**



**జోన్ 1లో..**

శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని నరసన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్ర నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాకివలస గ్రామంలో సీతారాముల దేవాలయంలో పూజలు నిర్వహించారు. జోరు వర్షంలో సైతం కార్యకర్తలు మంచి జోష్ తో మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వనిత మండలం బ్రిడ్జి దగ్గర సెల్ఫీ చాలెంజ్ చేశారు. ఈదుల వలస గ్రామంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. నరసన్నపేట టౌన్ లో ఎర్రంనాయుడు చిల్డ్రన్ పార్క్ ను టీడీపీ నేతలు పరిశీలించి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. బుడితి గ్రామంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మంచినీటి రక్షిత నీటి పథకం పరిశీలన చేసి సెల్ఫీ దిగి చాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్, నియోజకవర్గ ఇన్చార్జిలు బగ్గు రమణ మూర్తి, కలమట కలమట వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, రాష్ట్ర రైతు కార్యదర్శి జల్లు చంద్రమౌళి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కోరాడ హరిగోపాల్, తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసు నాయుడు, తెలుగు మహిళా నాయకురాలు తమ్మినేని సుజాత, టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు బలగ పహర్ష, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి భవర రాము, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు పి ఎం జె బాబు.. నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

**జోన్-2 లో..**

భవిష్యత్తుకు భరోసా చైతన్య రథయాత్ర జోన్-2 పరిధిలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, రాష్ట్ర టీడీపీ కోశాధికారి మింటే పార్ధసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు తదితరులు వీరవాసరం నుంచి బస్సుయాత్రను ప్రారంభించారు. నందమూరిగరువు గ్రామంలోని అంజనేయస్వామి గుడి వద్ద పూజలు నిర్వహించి ముందుకు సాగారు. అనంతరం పాలకోడేరు మీదుగా బస్సుయాత్ర భీమవరం పట్టణంలోకి ప్రవేశించింది. భీమవరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు యిందుకూరి సుబ్రహ్మణ్యం రాజు, కార్యదర్శి గూడూరు సుబ్బారావు, జిల్లా గౌడ సాధికార సమితి కన్వీనర్ వీరమల్లు సూరిబాబు, కృష్ణబలిజ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు గంటా త్రిమూర్తులు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, రాష్ట్ర శెట్టిబలిజ సాధికార సమితి సభ్యులు బొక్కా సూరిబాబు ఆధ్వర్యంలో చైతన్య రథయాత్రకు ఘనస్వాగతం పలికి భారీ బైక్ ర్యాలీతో పట్టణంలో ఊరేగారు. భీమవరం పట్టణంలో ఎన్టీఆర్, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జువ్వలపాలెం రోడ్డులోని ఆనంద్ కన్వెన్షన్ సెంటర్ వరకూ చైతన్య రథయాత్ర నిర్వహించారు. అనంతరం ఆనంద్ కన్వెన్షన్ సెంటరులో రాష్ట్ర టీడీపీ కోశాధికారి మింటే పార్ధసారధి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో జోన్-2 టీడీపీ కోఆర్డినేటర్, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పేరు చెబితే ఇవాళ దేశమంతా హత్యలు, అత్యాచారాల కేంద్రంగా చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపుకోవడం కోసమే జగన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వ ప్రకటనల పేరిట దోచుకుంటున్నాడని అరోపించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసిన వారు సైతం ఇప్పుడు పశ్చాత్తాప పడేలా జగన్‌రెడ్డి దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. నాలుగేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో పడిపోయిందన్నారు. అక్వా రంగానికి విద్యుత్ చార్జీలు పెంచి రైతుల ఉసురు పోసుకుంటున్నారని ఆరోపించారు. లోకేష్ యువగళం ప్రజాగళమైందన్నారు. టీడీపీ కూటమి రంగంలోకి దిగితే వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి నెలకొందన్నారు. ఐ ప్యాక్ టీములు కూడా జగన్ పాలనకు అఖరి రోజులని చెబుతున్నారన్నారు. జగన్ చేతగాని పాలన చూసి వైసీపీ జిల్లా అధ్యక్షుడొకరు రాజీనామా చేసి పోయారన్నారు. గోదావరి జిల్లాలో ఒక మంత్రి, ఒక ఎంపీ మధ్య అంతర్గత పోరు వీధికెక్కిన విషయాన్ని వివరించారు. ఎప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలుపు ఖాయమని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, ఆమె భర్త ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రిలో ఉన్నా ఈ కార్యక్రమం వాయిదా వేయవద్దని చైతన్య రథయాత్రను నిర్వహించడం పార్టీ పట్ల వారి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ టీడీపీ మినీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసామని అన్నారు. దేశానికి ప్రధానిగా చేసిన ఇందిరా గాంధీకి రాని ఆలోచన ఆనాడు అన్న ఎన్టీఅర్ చేశారని, ఆడబడుచులకు ఆస్తి హక్కు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళల ఆర్థిక పురోగతికి చంద్రబాబు బాటలు వేసారని చెప్పారు. మహిళల కన్నీళ్ళు తుడిచేందుకు కట్టెల పొయ్యి వద్దని, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని చెప్పారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత టీడీపీదే అన్నారు. మహిళల పక్షపాతి చంద్రన్న అని చెప్పారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలో మహాశక్తి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ ఉచిత రవాణాతో మహిళలకు చంద్రబాబు ఇస్తున్న వరాల గురించి వివరించారు. భీమవరంలో 7 వేల టిడ్కో ఇళ్ళు టీడీపీ హయాంలో 90 శాతం నిర్మాణం పూర్తి చేశామని, ఈ నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం పది శాతం పూర్తి చేయలేకపోయిందన్నారు. కరోనా సమయంలో ఎందరో మహిళలు తమకు ఇళ్ళు అందకపోవడంపై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మద్యపాన నిషేధం హామీ ఇచ్చిన జగన్ రెడ్డి పదిహేనేళ్ళ పాటు మద్యం షాపులను తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెచ్చాడని మండిపడ్డారు. భీమవరం టీడీపీ ఇంఛార్జి తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో అన్ని సీట్లు టీడీపీ గెలుచుకుంటుందన్నారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ కక్షపూరిత పాలనతో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందన్నారు. జగన్, అతని అనుయాయులను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, దాడులు చేసి బెదిరిస్తున్నారని చెప్పారు. కేసులు, వేధింపుల కారణంగా ఈ అరాచక పాలనపై ఇప్పటికిప్పుడు ప్రజా వ్యతిరేకత బయటపడకపోయినా ఎన్నికల నాటికి వారి ఆగ్రహం వెల్లువలా

14లో..





# వైసీపీ పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయి

13వ పేజి తరువాయి..

బయటపడి జగన్ పాలనను తుదముట్టించడం ఖాయమన్నారు. భీమవరం టీడీపీ ఇంఛార్జి తోట సీతారామలక్ష్మి అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నా ఇక్కడ చైతన్య రథయాత్రను స్థానిక నాయకులు, కార్యకర్తల సహకారంతో నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన జగన్ రెడ్డికి పాలించే అర్హత లేదన్నారు. ఇటీవల శాసనమండలి ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులను గెలిపించి ప్రజలనాడిని స్పష్టం చేశారని అన్నారు. రేపు పులివెందులలో కూడా వైసీపీ ఓటమి ఖాయమన్నారు. వైసీపీ వైఫల్యాలను ఇంటింటికీ ప్రచారం చేసి జగన్ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు.

తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ దళితులు నా మేనమామలు అని చెప్పిన జగన్ రెడ్డి సీఎం అయ్యాక దళితుల పైనే దాడులు చేస్తున్నారని, దళితులపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదు... హిందువు కాదు.. అతనొక సైకో అని విమర్శించారు.

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ మహిళా సంక్షేమం టీడీపీకే సాధ్యమన్నారు. నాడు ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిహక్కు, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇస్తే, చంద్రబాబు డ్వాక్రా గ్రూపుల ద్వారా ఆర్థిక స్వావలంబన కల్పించారని గుర్తు చేశారు. ఇప్పుడు మహాశక్తి హామీల ద్వారా మహిళలకు మరోసారి ఆర్థిక బలం కల్పిస్తున్న చంద్రన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ హయాంలో భీమవరం రాష్ట్రం లోనే ముఖ్య పట్టణంగా అభివృద్ధి చెందితే, గత నాలుగేళ్లలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క అభివృద్ధి పని జరగలేదని విమర్శించారు. లోకేష్ పాదయాత్రతో వైసీపీకి, జగన్ రెడ్డి తాడేపల్లి పాలెస్ పునాదులు కదిలిపోతున్నాయని చెప్పారు.

ఈ సభలో ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యేలు గన్ని వీరాంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నర్సాపురం, తాడేపల్లిగూడెం టీడీపీ ఇంఛార్జులు పొత్తూరి రామరాజు, వలవల బాబ్జీ, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శులు కొత్త నాగబాబు, వేంద్ర శ్రీను, దాసరి ఆంజనేయులు, పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్, జోన్-2 టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి, భీమవరం మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ మెరగాని నారాయణమ్మ, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి కోళ్ళ నాగబాబు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి, టీడీపీ నాయకులు తోట జగదీష్, ఉప్పులూరి చంద్రశేఖర్, వీరవల్లి చంద్రశేఖర్, కవురు పృథ్వీ, రేవు వెంకన్న, బర్రే నెహ్రూ, నాగిడి ముత్యాలరావు, తోట ఫణి, బూడి పల్లాలు, యిర్రింకి బుజ్జి, కట్టా రాంబాబు, గోడి నాగరాజు, రియాజుద్దీన్, జుత్తుగ శ్రీనివాస్, తెలుగుమహిళ నాయకురాలు నసీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 4 లో..**

తిరపతి పార్లమెంటు పరిధిలోని గూడూరు నియోజకవర్గంలో మండల కేంద్రమైన చిల్లకూరు పంచాయతీలో నియోజవర్గ ఇన్‌చార్జ్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చైతన్య రథ బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పంచాయతీలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ సైకో ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకో పాలనకు స్వస్తి చెప్పి చంద్రన్న పాలనకు అందరం స్వాగతం పలకాలన్నారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ మంత్రి పరసా వెంకట రత్నం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, తానంకి నానాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కిరణ్ కుమార్, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, ఎస్సీ సెల్ నాయకుడు శ్రీపతి బాబు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి, వెంకటేశ్వర్లు రాజు, శ్రీనివాసరావు, మధు సూదన్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, కిషోర్ నాయుడు, పట్టాభిరెడ్డి, కొండా రామచంద్ర రెడ్డి, దినేష్, రామూర్తి, నవీన్ చంద్ర, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జోన్ -5లో..**

కడప పార్లమెంట్ పరిధిలోని మైదుకూరు నియోజవకర్గంలో నియోజకవర్గ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బస్సుయాత్ర నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభించి దువ్వూరు పట్టణంలోని గుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం దువ్వూరులో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్, నియోజకవర్గం పరిశీలకుడు జె ఎల్ మురళీధర్, పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బి.టెక్ రవి, కడప









నియోజకవర్గం ఇంచార్జ్ అమీర్ బాబు, ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, ముక్తియార్, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ కృష్ణా, తెలుగుమహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, టీడీపీ సీనియర్ నాయకులు అలంఖాన్ పల్లి లక్ష్మిరెడ్డి, మండల అధ్యక్షులు ముఖ్య నాయకులతో పాటు జిల్లాలో గల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చైతన్య రథసారధులకు సత్కారం

రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ చైతన్య రథయాత్ర మంగళవారం భీమవరం చేరుకుంది. ఈ సందర్భంగా చైతన్య రథం డ్రైవర్ రవి, సహాయకుడు శ్రీనులను పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్ సత్కరించారు. డ్రైవర్ రవి, సహాయకుడు శ్రీనులకు శాలువా కప్పి, నూతన వస్త్రాలు, నగదు బహుమతితో సత్కరించారు. ఈ సందర్భంగా వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం మినీ మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలలోకి తీసుకు వెళ్ళేందుకు చేపట్టిన చైతన్య రథయాత్ర ఇప్పటి వరకూ 25 నియోజకవర్గాలలో విజయవంతంగా పూర్తయ్యిందన్నారు.

### నేటి (19-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రలు

**జోన్-2:** నరసాపురం పార్లమెంట్‌లోని తాడేపల్లిగూడెం నియోజకవర్గం కస్ప పెంటపాడు గోపాలస్వామి దేవాలయం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-5 :** కడప పార్లమెంట్‌లోని కడప నియోజకవర్గంలో అలంకనపల్లె సర్కిల్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

చైతన్యరథం

# సీమలో రెండో రోజు తెలుగుయువత ఆధ్వర్యంలో డిక్లరేషన్‌పై ప్రచారం

వివిధ ప్రాంతాల్లో కరప్రతాలు పంపిణీ... అవగాహన సదస్సులు





**రాయలసీమ (చైతన్యరథం):** అధికారంలోకి వచ్చిన 5ఏళ్లలో సీమ రూపురేఖలు మారుస్తామని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయడంతో పాటు పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టేలా మిషన్ రాయలసీమ డిక్లరేషన్ అమలు చేస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రకటించిన సంగతి తెలసిందే. ఈ నేపథ్యంలో మిషన్ రాయలసీమ ద్వారా సీమకు కలిగే ప్రయోజనాలు తెలయజేస్తూ తెలుగుయువత ఆధ్వర్యంలో సీమ వ్యాప్తంగా అమా జిల్లాల్లో నేతలు కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం పలు ప్రాంతాల్లో తెలుగుయువత నేతలు డిక్లరేషన్‌పై ప్రచారం నిర్వహించారు. కడలో తెలుగుయువత నేతలు కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దిన్ అధ్వర్యంలో కడప నగరంలోని ముఖ్యమైన కూడళ్లలో డిక్లరషన్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నగర ఉపాధ్యక్షులు మహమ్మద్ షా, మైనారిటీ నాయకులు సయ్యద్ నాయబ్, తెలుగుయువత నాయకులు షేక్ షా, శివ అడ్వకేట్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీ యోగిమల్లవరం సర్కిల్ నందు మిషన్ రాయలసీమ ప్రణాళిక కరపత్రాలను తెలుగుయువత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ తెలుగు యువత ప్రెసిడెంట్ రావిళ్ళ సురేంద్ర, నియోజక వర్గం తెలుగు యువత ప్రెసిడెంట్ సురేష్ చౌదరి యువత నాయకులు మధుసేకర్, మునిరత్నం,వాసు, పాండు, కిషోర్,హరి రామ్, మునికృష్ణ రెడ్డి, సాయి, వెంకటేష్, మునిసేకర్, రాజశేఖర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మిషన్ రాయలసీమ డిక్లరేషన్ కరప్రతాలను టీడీపీ నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నేతలు పాల్గొన్నారు. అనంతపురం నియోజకవర్గంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ప్రజలకు అందించారు.

## వాలంటీర్లు వైసీపీకి ఊడిగం చేస్తే ఊరుకోం

- బస్సుయాత్రలో హెచ్చరికలు జారీ చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**నరసన్నపేట (చైతన్యరథం):** అధికార పార్టీ అండచూసుకుని టీడీపీ కార్యకర్తలను, సామాన్య ప్రజలను వేధిస్తున్న వారి వివరాలు డైరీలో భద్రంగా రాస్తున్నామని, అన్నిప్రాంతాల నుంచి సమాచారం సేకరిస్తున్నామని, టీడీపీ అధికారంలోకి వచ్చాక తొలి ఆరుమాసాల్లో ముందుగా వారి పని పడతామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.5కోట్ల మంది మహిళలు ఉన్నారు. ప్రతినెలా మహిళా శక్తి పేరిట ఒక్కొక్కరికి రూ.1500 చెల్లిస్తాం. ఏడాదికి మూడు సిలెండర్లు కూడా ఉచితంగా ఇస్తాం. రైతులకు ఏడాదికి రూ.20వేలు, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు అందజేస్తాం. రాష్ట్రానికి అత్యంత అవశ్యకం.. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం. ప్రజలు కూడా గుర్తించారు. వలంటీర్లు... వైసీపీకి ఊడిగం చేస్తే ఊరుకోం. ఖబడ్దార్ అంటూ అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజల భవితకై చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యయాత్రలో భాగంగా మంగళవారం నరసన్నపేట నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కింజరాపురామ్మోహన్ నాయుడు, జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్, నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు మెండ దాసునాయుడు తదితరులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి యాత్ర

- మహాశక్తి యాత్ర ప్రారంభించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**గొల్లపూడి (చైతన్యరథం):** టీడీపీ మేనిఫెస్టో క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకువెళ్లడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలో పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి చైతన్య రథాన్ని నియోజకవర్గ మహిళల కలిసి ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో చైతన్య రథం ద్వారా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యాని ఫెస్టోను ప్రచారం చేసేందుకు తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యం. దారు నాయక్, జువ్వ రామకృష్ణ, జంపాల సీతారామయ్య, నర్రా వాసు, చుట్టుకుదురు శ్రీనివాసరావు, నూతలపాటి వెంకటేశ్వరావు, నర్రా క్రాంతి, ధరణికోట విజయలక్ష్మి, కరిమికొండ శ్రీలక్ష్మి, అంకెం ఇందిరా ప్రియదర్శిని, ముప్పసాని భూలక్ష్మి, వల్లూరు జమాయి దేవకుమారి, చనుమోలు పద్మావతి, భూక్య కవిత, చి విజయ కామరుషి నాగ శ్రీ, సుందర లక్ష్మి కళ్యాణి, దాసరి లక్ష్మి, బోయిన శివ పార్వతి, రమ్యకృష్ణ, దేవడిగి రాణి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చైతన్యరథం

# నరసరావుపేట నయా నయీామ్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

- బాధ్యతాయుతమైన పదవిలో ఉండి వీధి గుండాల్లా వ్యవహరిస్తారా?
- ఎమ్మెల్యే గోపిరెడ్డి పై ధ్వజమెత్తిన టీడీపీ నేత చదవాడ అరవిందబాబు



**నరసరావుపేట (చైతన్యరథం):** నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపెడుతున్నామనే అక్కసుతోనే రౌడీలను అడ్డుపెట్టుకుని టీడీపీ కార్యకర్తలపై రాళ్ల దాడికి పాల్పడుతున్నారని టీడీపీ నేత చదలవాడ అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసరావుపేట నయా నయీమ్‌గా గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మారారని, బాధ్యతా యుతమైన పదిలో ఉండి వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని చదలవాడ ధ్వజమెత్తారు. ఈ మేరకు నరసరావుపేటలో నిర్వహించిన మీడియా సమావే శంలో అరవిందబాబు మాట్లాడుతూ... అక్రమ రేషన్ బియ్యం పట్టించారన్న అక్కసుతోనే చల్లా సుబ్బారావుపై వైసీపీ మూకలు దాడికిపాల్పడ్డారని అన్నారు. నరసరావుపేటలో ఎక్కడ ఏ గొడవ జరిగిన ఈ కిరాయి గుండాలు ఉంటారని, ఇబ్రహీం హత్యలో పాల్గొన్నది కూడా ఈ కిరాయి గుండాలేనని చదలవాడ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిరాయి గుండాలను అమరావతి హెూమ్స్ కాలనీవాసులు ప్రతిఘటించే సరికి విషయం తెలుసుకున్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 200 మంది అకు రౌడీలతో కవాతు నిర్వహించి టీడీపీ కార్యకర్తలపై రాళ్ల దాడికి పాల్పడి వాహనాలను ధ్వంసం చేశారని అన్నారు. గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు రావడంలేదని కేవలం కిరాయి గుండాలను పెట్టుకుని గోపి-ఒడ్డి అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారని అరవిందబాబు పేర్కొన్నారు. ప్రజల పోపక్షాన నిలబడి అవినీతి, అక్రమాలకు వ్యతి రేకంగా పోరాడుతున్న నన్ను ప్రజలు గౌరవిస్తుంటే గోపిరెడ్డిని మాత్రం చీదరించుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ దుర్మార్గం జరిగిన దాని వెనక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హస్తం ఉంటుందన్నారు. పమిడిపాడు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటిని కబ్జా చేసి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రూ.15 లక్షలు డిమాండ్ చేయడంతో అవ్యక్తి ప్రాధేయపడి నా కిడ్నీ అమ్ముకొని డబ్బులు ఇచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి డైరెక్షన్లో వీధి గుండాలు టీడీపీ కార్యకర్తల పై రాళ్ల దాడి చేశారన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి అవినీతి,అక్రమాలపై మేము చేసిన ఆరోపణలు కట్టుబడి ఉన్నామని ఎక్కడైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని అరవింద బాబు తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తన నేర ప్రవృత్తిని మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో దేహ శుద్ధి చేస్తామని హెచ్చరించారు.

## నూజివీడులో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం

- కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు
- దొంగ ఓటర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన



**నూజివీడు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూజివీడు పట్టణం, నూజివీడు రూరల్, ఆగిరిపల్లి మండలాల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులకు ఇంట్ గ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఓటర్ వెరిఫికేషన్, మన టి.డి.పి యాప్ ఉపయోగాలు, ఆర్.టి.ఎస్ సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముద్దర బోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పార్టీ గెలుపు అంతా పోల్ మేనేజ్మెంట్ మీద ఆధార పడి ఉందని, దొంగ ఓటర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ నెల 21వ తేదీ నుంచి ఆగష్టు 21 వ తేదీ వరకు భారత ఎన్నిక కమీషన్ ఆదేశానుసారం జరిగే ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్ ల తో గ్రామంలోని బూత్ లెవల్ ఏజెంట్ కలిసి పాల్గొని ఓటర్ల పోలింగ్ స్టేషన్ల క్రమబద్ధీకరణ / ఓటర్ లిస్టులో తప్పులు తొలగించడం / ఏపిక్ కార్డులలో ఫోటో సరిగా లేని సందర్భంలో కొత్త ఫోటోలను జత చేయడం / ఓటర్ లిస్టులోని సెక్షన్ మరియు విభాగంలను నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, ఆగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిసెట్టి జగదీష్ , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొండా మంగయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చలసాని గోపాలకృష్ణ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జిలు యనమదల సత్యనారాయణ (నాని), మంద శ్రీనివాసరావు, జన్నావుల రాజశేఖర్, నక్కనబోయిన సాంబశివరావు, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా నాయకురాలు గొల్ల దుర్గాదేవి, ఏలూరు పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొమ్మని విజయ , ఏలూరు పార్లమెంట్ డ్వాక్రా మహిళా సెక్రటరీ సయ్యద్ నజీమా గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సమన్వయ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులు

- టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ - ముఖ్యఅతిథిగా జ్యోతుల నవీన్



**జగ్గంపేట(చైతన్యరథం):** నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కమిటీ ఇన్చార్జి, మండల పార్టీ అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, టీడీపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులు జగ్గంపేట టిడిపి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక పరిశీలకులు వస్తారని ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు గండేపల్లి మండలం ఉదయం 11 గంటల నుండి 12:00 వరకు జగ్గంపేట మండలం మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు గోకవరం మండలం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు కిర్లంపూడి మండలాలకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని పైన పేర్కొన్న అన్ని కమిటీలు ఈ కార్యక్రమానికి విధిగా హాజరవ్వాలని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి దాపర్తి సీతారామయ్య, కిర్లంపూడి మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ, కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర పాల్గొన్నారు.



కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ అధ్యక్షతన, ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ హాజరయ్యారు.

# జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

- ఎన్నికల్లో ఓడిపోతానేమోనని భయంతో దొంగ ఓట్లుకు తెరతీసిన జగన్
- నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు ప్రారంభం
- నియోజకవర్గ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు



**పోలవరం (చైతన్యరథం):** రాష్ట్రంలో జగన్ పాలనలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల్లో జగన్‌పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఎలా అయినా ఎన్నికల్లో గెలవాలని తనకు ఉన్న అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి దొంగఓట్లు చేర్చి గెలవాలని చూస్తున్నాడని నియోజకవర్గం ఇంచార్జి బొరగం శ్రీనివాసులు అన్నారు. టి నరసా పురం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు నాయుడు రామ కృష్ణారావు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గం ఇంచార్జి బొరగం శ్రీనివాసులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పారేపల్లి రామారావు, కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్ హాజర'య్యారు. ఈ కార్యక్రమంలో బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జి లకు అర్ టీ ఎస్, మన టిడిపి యాప్, ఓటర్ వెరిఫి కేషన్ తదితర అంశాలపై ఐటీడిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు శావిలి సుభాస్ చంద్రబోస్, బిసి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండపల్లి రవి, ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి జారం చాందినీ విద్యా సాగరిక శిక్షణా ఇవ్వటం జరిగింది. అనంతరం బొరగం శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు జయవరపు శ్రీరామ్మూర్తి, శీలం వేంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పారేపల్లి రామారావు మాట్లాడుతూ.. బూత్ ఇంచార్జిలు అందరూ ప్రతి బూత్‌లో ఓటర్ల వెరిఫికేషన్ ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవాలని, అర్హత ఉండి ఓటు హక్కు లేనివారిని చేర్పించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలనీ, గెలుపు కోసం కృషి చేసి ప్రతి బూత్‌లో మంచి మెజార్టీ తీసుకురావాలని దిశా నిర్దేశం చేయటం జరిగింది. అదేవిధంగా మన టిడిపి యాప్ నీ ఉప యోగించి మంచి పాయింట్లు సాధించి చంద్రబాబు నుండి ప్రశంసా పత్రాన్ని పొందిన సాధనాల జగదీష్ నీ ఇంచార్జి, ముఖ్య నాయకులు సన్మానించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లి రమేష్, మండల ప్రధాన కార్య దర్శి ఆచంట అనిల్, మాజీ మండల పార్టీ అధ్యక్షు లు పిన్నమనేని మధుసుధన్, మాజీ సొసైటీ చైర్మన్ బొంతు సత్యనారయణ, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు పొట్టా రామారావు, క్లస్టర్ ఇంచార్జి సందేపూడి సాయి, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి తోట లక్ష్మి నారాయణ, తెలుగుయువత నియోజకవర్గం అధ్యక్షులు గన్నిన సురేంద్రనాధ్ చౌదరి, వాసిరెడ్డి రామ్మోహన్, జోనుబోయిన సొంబాబు, సాధనాల బూసిబాబు, కాటేపల్లి సత్యనారయణ, తాళ్ళ దుర్గారావు, మెతుకుమిల్లి నాగేంద్ర, సర్పంచ్ మెతుకుమిల్లి గోపాలరావు, కొరివి వెంకటేశ్వరరావు, మండవ ఆదిత్య, కాల్నిడి రాంబాబు, మొడియం సూర్యచంద్రం, గండబోయిన వెంకట్రావు, గండ బోయిన శ్రీను, పెరం రాంబాబు, దవులూరి కృష్ణ మోహన్, అద్దంకి జగ్గారావు, పెద్దిన చంద్రశేఖర్, బలుసు లోకేష్, వాసిరెడ్డి రామ్మోహన్, వాసిరెడ్డి రామకృష్ణ, పిన్నమనేని సురేష్, ఎల్లపు సురేష్, జోనుబోయిన దుర్గారావు, పుట్టాల సతీష్, కుంజా లోకేష్ తదితరులు హాజరయ్యారు.

# మహిళల్ని కించపరిచే వైసీపీ మూకలకు చెప్పు దెబ్బలు ఖాయం

- పత్రికా సమావేశంలో మండిపడ్డ యార్లగడ్డ సుచిత్ర




**పెనమలూరు (చైతన్యరథం) :** మహిళలను కించపరిచే వైసీపీ మూకలకు చెప్పు దెబ్బలు తప్పవని రాష్ట్ర తెలుగుమహిళా అధికార ప్రతినిధి యర్లగడ్డ సుచిత్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పెనమలూరు మీడియాతో మాట్లా డుతూ... మహిళలపై అసభ్య పోస్టులు పెట్టిన వారికి చెప్పు దెబ్బలతో బుద్ధి చెప్తామని హెచ్చరిం చారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అకృ త్యాలపై ప్రశ్నిస్తున్న టీడీపీ తెలుగు మహిళ అధ్యక్షు రాలు వంగలపూడి అనితపై అసభ్య పోస్టులు పెట్టడం పిరికిపంద చర్య అని అన్నారు. తెలుగు మహిళలు ఏ సమస్యపై అయినా వీరోచితంగా పోరాడుతన్నారని, జగన్‌రెడ్డి ప్రభుత్వంలో జరుగు తున్న అక్రమాలు, అఘాయిత్యాలపై అనిత వీరోచి తంగా పోరాడుతున్నారన్నారు. వంగలపూడి అనితపై అసభ్య పోస్టులు పెట్టిన వైసీపీ కార్యకర్త కే.సజ్జనరావు బేషరతుగా క్షమాపణలు చెప్పాల న్నారు. సజ్జనరావు పోస్టులు చూసి మహిళలు అసహ్యించుకుంటున్నారన్నారు. గతంలో కూడా దళిత మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యపై ఇటువంటి పోస్టులే పెట్టారన్నారు. ఇటువంటి నీచులను జగన్ రెడ్డి పెంచి పోషిస్తున్నాడుని. జగన్ రెడ్డికి, వైసీపీ నాయకులకి మహిళలంటే ఏమాత్రం గౌరవం లేదన్నారు. మహిళలపై ఇంత అసభ్యక రమైన పోస్టులు పెడుతుంటే మహిళ చైర్ పర్సన్ ఎందుకు స్పందించడంలేదో చెప్పాలన్నారు. జగన రెడ్డి పార్టీలో మంత్రులు, శాసనసభ్యులు అచ్చోసిన ఆంబోతులు లాగా తయారయ్యారని, రాష్ట్రం లోని మహిళలు ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి స్పందించక పోవడం విచారకరమ న్నారు. హోం మంత్రి ఒక మహిళ అయ్యుండి కనీస స్పందన లేకపోవడం మంత్రి పది వికే అర్హురాలు కాదన్నారు. రాష్ట్రంలో పోలీసులు అసలు ఉన్నా రా? అని అమె ప్రశ్నించారు. వైసీపీ మూకలు ఏ మహిళ పైన ఇటువంటి అసభ్యకరమైన పోస్టులు పెడితే చెప్పు దెబ్బలు తప్పవని సుచిత్ర హెచ్చరిం చారు. ఈ సమావేశంలో తెలుగు మహిళలు భూక్యసౌజన్య, పండుల రజిని పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని తిరిగి పున:నిర్మాణం చేయగలిగిన సత్తా టీడీపీ సొంతం

- గుడివాడ టికెట్ ఎవరిదైనా సరే.. 2024లో టీడీపీ గెలుపు ఖాయం
- టీడీపీ నేత వెనిగళ్ల రాము

**గుడివాడ (చైతన్యరథం):** గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి పున: నిర్మాణం చేయగలిగిన సత్తా ఒక్క టీడీపీకే సొంతమని, చంద్రబాబు విజన్ దేశానికి మార్గదర్శకం నిలుస్తోందని గుడివాడ నియోజకవర్గ టీడీపీ నేత వెనిగళ్ల రాము వ్యాఖ్యానించారు. చంద్రబాబు విజన్ 2020 ప్రతిఫలమే నేటి హైదరాబాద్ అని అన్నారు. ఈ మేరకు గుడివాడలో నిర్వహించిన బస్సు యాత్రలో పాల్గొన్న రాము... చంద్రబాబు విజన్ 2047 అద్భుతంగా ఉండబోతుందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనకబడిందని, అభివృద్ధి లేకపోవడంతో చదువుకున్న యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని అన్నారు. గుడివాడ టికెట్ ఎవరిదైనా సరే... అక్కడ 2024లో టీడీపీ గెలుపు ఖాయమన్నారు. టీడీపీ జెండా



ఎగురువేయడం లక్ష్యంగా పనిచేస్తానని, వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు.

# రంగా అసలు కథ ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ సూచన



**సత్తెనపల్లి (చైతన్యరథం):** పేదల కోసం అనుక్షణం పోరాడిన శక్తి వంగవీటి రంగా అని, అటువంటి మహనీయుని జీవిత చరిత్రను కొందరు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నారని మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సత్తెనపల్లిలో నిర్వహించిన రంగా అసలు కథ పుస్తకం విడుదల కార్యక్రమంలో కన్నా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... వంగవీటి రంగా నిజమైన జీవిత చరిత్రను 'రంగా.. అసలు కథ' పుస్తకం ద్వారా సమాజానికి అందించిన కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యంకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాని అన్నారు. 'రంగా.. అసలు కథ' పుస్తకం ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని, ఇప్పటి తరానికైనా అసలు నిజాలు తెలియాల్సిన అ వసరం ఎంతైనా ఉందని, అయ జీవితంలో చోటుచేసుకున్న కొన్ని పరిణమాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికాలో మినీ డ్యాంల నిర్మాణం అద్భుతం

డేనీసన్ డ్యామ్‌ను సందర్శించిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**అమెరికా (చైతన్యరథం) :** అమెరికా దేశంలో 1943లోనే నిర్మించిన మినీ డ్యాంల నిర్మాణం అద్భుతం అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం అమెరికా దేశంలోని టెక్సాస్-ఒకలహోమా రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న డేనీసన్ డ్యాం ను ఆమన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ.. 1943లో ప్రాంతంలో రెండవ ప్రపంచ యుద్ధం సందర్భంగా అమెరికా దేశంలో విద్యుత్ కొరత తీర్చడానికి తక్కువ ఖర్చుతో కాంక్రీట్ స్ట్రక్చర్ లేకుండా రెడ్ రివర్ మీద టెక్సాస్ ఒకల హోమ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో కేవలం ఎర్త్ కం రాక్ ఫీల్డ్ డ్యాం (ఈ సి అర్ ఎఫ్) ను నిర్మించి దాని ఎగువ భాగంలో ఉన్న రిజర్వాయర్ లో ఇంటెక్ స్ట్రక్చర్ నిర్మించి ఎత్తును పెంచి టర్బైన్ ద్వారా 8.49 మిలియన్ మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని రెడ్ రివర్ మీద 165 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించి దీని క్రింద 1,46,000 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారని అన్నారు. మన ఆంధ్రప్రదేశ్ ని ఉపనదుల ద్వారా వృధా అవుతున్న నీటిని సద్వినియోగం చేసుకుని తక్కువ ఖర్చుతో ఇలాంటి మినీ డ్యాంలు నిర్మించి రైతులకు సాగునీరు,రాష్ట్రానికి విద్యుత్ ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఎన్ అర్ ఐ లు తుమ్మల రాంబాబు, కాకర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడిలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ అధ్యక్షతన,ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ మాట్లాడుతూ.. టీడిపి ఆదేశాల ప్రకారం బూతు ఇన్చార్జిలు, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జిలు విధిగా ఓటర్ వెరిఫికేషన్ చేయాలని, ముఖ్యంగా అధికార వైసిపి 2024లో మళ్ళీ అధికారమే లక్ష్యంగా ఒక్కొక్క డోర్ నెంబర్ మీద 700 నుండి 800 దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని, అదే విధంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తీసివేస్తున్నారని అన్నారు. కాబట్టి అధికార పార్టీని దీటుగా ఎదుర్కోవడానికి ఓట్లు పోకుండా ఉండాలని మంచి సదుద్దేశంతోనే ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. ఐటీడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ మన టిడిపి యాప్ ను ఇన్స్టాల్ చేసుకోవాలని, మన టిడిపి యాప్ నుండి జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో,కార్యకర్తలపై చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వ విధానాలని ఎండ గట్టాలని 2024లో తెలుగుదేశం పార్టీ గెలుపు ధ్యేయంగా పనిచేయా లని, ఇంటిగ్రేటెడ్ శిక్షకులైన విజయ్ ఓటర్ వెరిఫికేషన్ ఎలా చేయాలో, అందులో ఉన్న లోటుపాట్లను వివరిస్తూ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నంబూరి రామచంద్ర రాజు, యూనిట్ ఇంచార్జ్‌లు పాకనాటి కాశీ దుర్గారావు, శీలం గోపి,శివారెడ్డి హరికృష్ణ, చిలాంకురి బాబీ, బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన జగన్

-టీడీపీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి

**జమ్మలమడుగు (చైతన్యరథం):** అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని జమ్మలమడుగు ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి ప్రజలను కోరారు. పెద్దముడియం మండలం కొండ పాంపల్లె గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొన్న చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి ముందుగా గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ..ఈ ప్రభుత్వంలో, విద్యుత్ చార్జీలు బస్సు చార్జీలు, ఇంటిపన్ను భారీగా పెంచారన్నారు. రానున్న ఎన్నిక ల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి యువగళం ద్వారా నిరుద్యోగ భృతిని 3000 రూపాయలు ఇస్తామన్నారు. మినీ మేనిఫెస్టో ప్రకటించిన మహాశక్తి సంక్షేమపథకాలను అమలు చేయాలంటే రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి జంబా పురం రమణా రెడ్డి, కొండ పాంపల్లె గ్రామ నాయ కులు ఆవుల ఓబులేసు,గోపాల్ రెడ్డి, రాము, సుబ్బన్న, రమణా, గురప్ప, మాధుసూదన్ రెడ్డి, మహీంద్ర రెడ్డిప్రసాద్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, గురవయ్య, కమల్ భాష, ముల్ల బాషా, నరసయ్య, సోమశేఖర్, తులసి రెడ్డి, శశి, రామకృష్ణ రెడ్డి, జంబు గాళ్ల నరసింహులు, గౌరీ, చిన్నాఓబులేసు, నరసింహులు, అది గురప్ప, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు, పాపాయి పల్లె గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రజిని హయాంలో..

# చిలకలూరిపేట మంచినీటికి నోచుకోలేని దుస్థితి

- గల్లా పెట్టే నింపుకోవడమే తప్ప రజిని వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- మంత్రి విడదల రజినిపై మండిపడ్డ ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట (చైతన్యరథం):** మంత్రి రజిని తన గల్లాపెట్టే నింపుకోవడంలో చూపించే శ్రద్ధ కొంతైనా నియోజకవర్గ ప్రజల సమస్యలపై దృష్టి పెడితే బాగుంటుందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. చిలకలూరిపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తెదేపా హయాంలో వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేసి పూర్తి చేయడం జరిగిందని.. దాదాపు పూర్తయిన ఆస్పత్రిని కూడా అందుబాటులో తీసుకురాకుండా పేదలపై ఆర్థిక భారం మోపారని ప్రత్తిపాటి తెలిపారు. వైద్యారోగ్య శాఖ మంత్రి రజిని హయాంలో ఆస్పత్రి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని... 4 ఏళ్లలో ప్రభుత్వ ఆస్పత్రిని అందుబాటులో తీసుకొచ్చేందుకు మంత్రి రజిని చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. సెల్ఫీ ఛాలెంజ్ చేస్తే మంత్రి మాట్లాడిన దాఖలాలు కూడా లేవని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి అవసరమైన పరికరాలు, సామగ్రిని కూడా సమ కూర్చలేదని ప్రత్తిపాటి అన్నారు. ఇప్పుడేమో హడా వుడిగా రూ.9.50 కోట్లు మంజూరు చేశామని



ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. కొండవీడు కోటను రూ.20 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు చేశారని... చేతల్లో మాత్రం మొండిచేయి చూపారని ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వంలో కొండవీడు కోటలో ఒక అడుగు పనిచేసింది లేదని.. ఒక ఇటుక కూడా పెట్టింది లేదని ఆరోపించారు. ప్రభు త్వ ఆస్పత్రిని చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల కు ఎప్పటిలోగా అందుబాటులోకి తెస్తారో మంత్రి చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. చిలకలూరి పేట ఆస్పత్రి అందుబాటులోకి రాకపో వడం వల్ల ప్రజలు గుంటూరు జీజీహెచ్, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులు చెల్లించి వైద్యం పొందాల్సిన పరిస్థితి నెలకొందని... ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. మంత్రి రజిని వైఫల్యం కారణంగా పేదలు పూర్తిగా నష్టపోయారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద పడకల ఆస్పత్రి అందుబాటులోకి వచ్చి ఉంటే పేదలపై లక్షల రూపాయల భారం పడకుండా ఉండేదని అన్నారు. రూ.9.50 కోట్లు మంజూరు చేయించినట్లు మీడియాలో, పత్రికల్లో రాయించుకు న్నారని... ఎన్నికల కోడ్ వచ్చే లోపు రూ.9.50 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ ఆస్పత్రిని పూర్తి చేస్తారా లేదా కొండవీడు కోట అభివృద్ధి లాగానే పత్రికా ప్రకటనలే పరిమితం చేస్తారా? లేక సామాజిక మాధ్యమాల్లో హడావుడి చేయడానికే పరిమితం చేస్తారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. మంత్రి అసమర్థత వల్లే చిలకలూరిపేట పట్టణ ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మూడ్రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తున్నారని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడ్డాయని.. సాగర్‌లో నీళ్లు ఉన్నాయని.. ఏ అకాల వర్షాలు కురిసినా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎందుకు నింపలేదని మంత్రి రజినిని ప్రశ్నించారు. ఎంత నీరు అవసరం ఉంది.. మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారు.. అధికార యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. సాగర్ జలాలు విడుదల చేసే వరకు పట్టణానికి ఎంత నీరు అవసరం ఉందో తెలుసుకోవాల్సిన కనీస బాధ్యత మంత్రిపై లేదా అని అన్నారు. మంత్రి రజిని పుణ్యమా అని ఎంతోమంది ప్రజలు జ్వరాలు, అంటువ్యాధుల బారిన పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క వంద పడకల ఆస్పత్రిని పూర్తి చేయలేదని.. మరోపక్క మంచినీరు అందుబాటులో లేకుండా చేశారని అన్నారు. అరకొరగా సరఫరా చేస్తున్న నీటిని కూడా శుద్ధి చేయకుండా విడుదల చేస్తున్నారని తెలిపారు. చివరికి చిలకలూరిపేట పట్ట ణానికి మంచినీటికి కూడా నోచుకోలేని దుస్థితిని మంత్రి రజిని తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు.

## జాతీయ రహదారికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలి : దేవినేని ఉమా



**విజయవాడ (చైతన్యరథం):** గొల్లపూడి నుంచి పెద్ద అవుటుపల్లి జాతీయ రహదారి నిర్మాణానికి భూము లు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని పీడి,ఆర్ఓ లకు రైతులతో కలిసి దేవినేని ఉమామహేశ్వరావు వినతి పత్రాలు అందజేశారు. కాజా, గొల్లపూడి, పెద అవుటపల్లి ఆరు లైన్ల జాతీయ రహదారి పై ప్యాకేజి నెంబర్ మూడులో ఇచ్చిన భూముల రైతులకి వారి పోలాలోకి వెళ్ళటానికి సర్వీసు రోడ్డు నిర్మించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. నష్టపరిహారం విషయంలో కూడా తీవ్ర అన్యాయం జరుగుతున్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ అధికారులకి, జాతీయ రహదారి అధికారులకి సమన్వయ లోపం తోనే భూములు ఇచ్చిన రైతులకి తీవ్ర అన్యాయం జరుగుతు న్నదన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా గోడ నిర్మాణం చేసి పొలాలు, ఇళ్ళ ప్లాట్లకు వెళ్ళటానికి సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల నాయకులు కలిసి జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- రాజమండ్రిలో గొట్టుముక్కల రఘురామరాజు అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

**రాజమండ్రి (చైతన్యరథం):** రాజమండ్రి పార్లమెంట్ టీయన్‌టియుసి అధ్యక్షులు యర్రమోతు ధర్మ రాజు ఆధ్వర్యంలో ఎన్జీవోస్ హోమ్‌లో అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి టియన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టు ముక్కల రఘురామరాజు అధ్యక్షత వహించారు. టీ యన్‌టియుసి ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్సి దువ్వారపు రామారావు, రాజమండ్రి రూలర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, టియన్‌టియుసి రాష్ట్రా ఉపాధ్యక్షులు సబ్బతి ఫణీశ్వరరావు, రాష్ట్రా ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్, అధికార ప్రతినిధులు వాద ప్రసాద్‌రావు, సూర్యనారాయణమూర్తి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లక్కిశెట్టి సాయి, టీయన్‌టీయూసి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి యాళ్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఏఐటీయూసి, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్, పేపర్ మిల్ యూనియన్, జెట్టి యూనియన్, భవన నిర్మాణ యూనియన్, తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు కలిసి కట్టుగా కార్మిక సంక్షేమ జరగాలంటే జగన్ ప్రభుత్వాన్ని దింపాలని ముక్త కంఠంతో నినదించారు.



## 2వ రోజు అయితాబత్తుల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు



**అమలాపురం(చైతన్యరథం):** అసెంబ్లీ నియోజకవర్గంలోటీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన అల్ల వరం మండలం, ఉప్పలగుప్తం మండలం బూత్ కమిటీ కన్వీనర్‌లతో 2 వ రోజు ఇంటిగ్రేటె డ్ శిక్షణ తరగతులు క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్‌లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ.. ఐటీడిపి ద్వారా ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతి కార్యక్రమం,మన టిడిపి యాప్, ఓటర్ వెరిఫికేషన్ మరియు హౌస్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావ డానికి బూత్ కమిటీ కన్వీనర్ల బాధ్యత కీలకం అని కావున బూత్ కన్వీనర్లు అందరు బాధ్యతగా పని చేసి ప్రతి ఇంటికివెళ్లి ప్రతి ఓటును గుర్తించాలని, కొత్త ఓటర్ల నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు, అల్లవరం మండల పార్టీ అధ్యక్షులు దెందు కూరి సత్తిబాబు రాజు,ఉప్పలగుప్తం మండలపార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీ, వేగిరాజు వెంకట రాజు, కడలి వెంకటే శ్వరావు,దేశంశెట్టి లక్ష్మి నారాయణ, లంకె భీమ రాజు,మానేపల్లి బాలాజీ వేమా,బొప్ప ప్రభాత్, కాట్రు శ్రీను బాబు,గుత్తుల నాగేశ్వరావు, యాళ్ల కాసుబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# తెలుగుదేశం పార్టీకి బూత్ కన్వీనర్లే సైనికులు

- టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణా శిబిరంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** దేశ సరిహద్దుల్లో ప్రజల రక్షణ కోసం, రాత్రింబవళ్ళు కాపలాకాసి దేశ సంరక్షణ కోసం యుద్ధం చేసేది మిలటరీ సైనికులు అయితే రాష్ట్ర భవిష్యత్తు కోసం, వైకాపా వారితో జరిగే ఎన్నికల యుద్ధంలో తెలుగుదేశం పార్టీకి బూత్ కన్వీనర్లే సైనికులుగా మారి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆటోనగర్ లోని తెదేపా జిల్లాపార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జీలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాలు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అధ్యక్షత జరిగాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉదయం 2, 5, 6, 7, 8, 9 డివిజన్ల వారు, మధ్యాహ్నం 10, 11, 12, 13, 14, 15 డివిజన్ల వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ .. జూన్ 21వ తేదీ నుంచి అగస్టు 21వ తేదీ వరకు ఎలెక్షన్ కమీషన్ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బూత్ కూడా ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ప్రకియ జరుగుతున్నారు. గతంలో లేని విధంగా ప్రస్తుతం ఎన్నికల కమీషన్ ఈ వెరిఫికేషన్ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలకు కూడా అవకాశం కల్పించిందని, ఈ వెరిఫికేషన్ సమయంలో పార్టీ బూత్ ఏజెంట్లు కూడా బి.ఎల్.ఓ (ఎన్నికల అధికారి)తో కలిసి ఓటర్ లిస్టోని తప్పులను సరిచేసి, ఓటర్ లిస్టు ప్రక్షాళన చేసేందుకు ప్రధాన భూమికగా నిలవాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్లో అధికార పార్టీకి అనుకూలంగా బి.ఎల్.ఓ (ఎన్నికల అధికారి) ఏదైనా తప్పులు చేస్తే వెంటనే ఉన్నత అధికారులకు అలాగే పార్టీ కార్యాలయంకు పిర్యాదు చేయాలన్నారు. ఓటర్ లిస్టులో దొంగ ఓట్లు నమోదు చేసేందుకు గాని, ఉద్దేశ్య పూర్వకంగా తెదేపా వారి ఓట్లు తీసివేసేందుకు గాని, ఏ ఇతర తప్పులు చేసినా, అలా చేయడం సరికాదని బి.ఎల్.ఓకు చెప్పాలని, అయినా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే రాతపూర్వకంగా ఒక లెటర్ తీసుకోవాలని, అలాగే తన దృష్టికి తీసుకువస్తే దానిపై ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామన్నారు. ఎన్నికల వెరిఫికేషన్లో ఎక్కడైనా వాలెంటీర్ల పాల్గొన్నా, వారి ప్రమేయం ఉన్న వెంటనే కలెక్టర్కు ఫిర్యాదు చేసే హక్కును ఎన్నికల కమీషన్ కల్పించిందని, ఆ సమయంలో వాలెంటీర్ వచ్చినట్లుగా రుజువు చేసేందుకు ఫోటోకూడా తీయాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధలను ఉల్లంఘిస్తే ఆ అధికారులను ఎన్నికల కమీషన్ ఉద్యోగాల నుంచి తొలగిస్తుందని, తిరుపతి ఉపఎన్నికల్లో కూడా ఇలానే చేసిన అధికారులు ఇప్పటికీ కూడా వారి ఉద్యోగాలను కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఓటర్ వెరిఫికేషన్లో ఒకే ఇంట్లోని కుటుంబ సభ్యుల ఓట్లను ఒకే బూత్లోకి మరియు ఒకే సెక్షన్ ని మార్చుకునే అవకాశం ఉందని, అలాగే పేర్లలో చిన్నపాటి తప్పులను కూడా సరిచేసుకోవచ్చని, 2005 డిసెంబర్ నెలకు ముందు పుట్టిన ప్రతి ఒక్కరూ కూడా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రతి బూత్కు బూత్ లెవల్ ఆఫీసర్ తో పాటు 10 బూత్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని, బూత్ లెవల్ ఆఫీసర్ మరియు సూపర్ వైజర్ల పేర్లు, ఫోన్ నెంబర్ ఆయా బూత్ ఏజెంట్లకు ఇవ్వడం జరుగుతుందని, వారితో సమన్వయం చేసుకుని ఓటర్ లిస్టును పూర్తిస్థాయిలో వెరిఫికేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు సొంగా సంజయ్ వర్మ, షేక్. భాజా, అద్దేపల్లి శివ, వరలక్ష్మి, కోడెబోయిన ప్రవంతి, సిద్దెల వివేక్, నాజర్ వలీలు ఓటర్ వెరిఫికేషన్తో పాటు ఆర్.టి.ఎస్, ఐ.టి.డి.పి, మన టిడిపి యాప్, వాట్సాప్ గ్రూప్స్, సోషల్ మీడియాలతో పాటు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

---

## దళిత చైతన్య వేదికగా కాకుండా..

# అధికారి పార్టీకి కొమ్ముకాసే వేదిక అని పెట్టుకుంటే బాగుంటుంది

- వంగలపూడి అనితపై రాసిన అసత్య కథనాలను ఖండిస్తున్నాం
- ఎవరు, ఎందుకు చేశారో బహిరంగంగా సమాధానం చెప్పాలి
- సూర్య దినపత్రిక ఎడిటర్ కన్నెగంటి సజ్జన్‌రావుపై మండిపడ్డ ఎస్సీ సెల్ నేతలు



**నందిగామ (చైతన్యరథం):** మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సూర్య దిన పత్రిక ఎడిటర్ కన్నెకంటి సజ్జన్ రావు రాసినటువంటి అసత్య, నీచ కథనాలను, సజ్జనరావు వైఖరిని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేతలు తీవ్రంగా ఖండించారు. నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు మంగళ వారం నాడు వారు మాట్లాడుతూ... నిజంగా దళిత చైతన్య వేదిక అనే భావన నీకుంటే ఈ నాలుగేళ్ల కాలంలో ఎస్సీలకు 27 స్కీములు రద్దయ్యాయని, రాష్ట్రంలో మన దళితులపై దాడులు జరిగాయి. మన దళితులు ఎదుర్కొంటున్న అన్యాయాలు,అక్రమాల పక్షాన ఏనాడైనా నిలబడ్డావా? ఏ ఒక్క కథనమైనా రాశావా? దళిత చైతన్య వేదిక అంటూ నిన్న జరిగిన సంఘటన,అనితపై పోస్టులు పెట్టించింది నువ్వు, నీ అనుచరగణమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు నీ పోస్టులను వారే పెడతారు.. వైసీపీ లో నీ వర్గం మొత్తం పోస్ట్ చేశారు. నీకు సంబంధం లేకుంటే నీ తరఫున నీ సహచరులు, అనుచరులు పోస్టులను ఎందుకు డిలీట్ చేశారో బహిరంగంగా సమాధానం చెప్పాలి. ఇది చాలదా ఇంతకంటే పెద్ద నిదర్శనం ఏమైనా కావాలా? నిన్న మహిళ నేతలు వస్తున్నారని తెలిసి ఇంటిలో లేకుండా నువ్వు ఎందుకు పారిపోయావు. నిన్న నువ్వు ఇచ్చిన ఫిర్యాదుకి ఇక్కడ జరిగిన దానికి సంబంధం ఏముంది. దానిమీద చర్యలు తీసుకొని వారం రోజులలో పూర్తి స్థాయిలో దానిపై పూర్తి వివరణ ఇవ్వకపోతే దానిని నువ్వు చేసినట్లుగానే భావిస్తాము. వ్యవస్థలన్నీ అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నాయన్నారు.

ఈ వ్యవహారంలో నీ ప్రమేయం లేకపోతే ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ఈ వ్యవహారం మొత్తం ఎవరు రాశారో తెలియజేయాలి. లేని పక్షంలో ఈ తతంగమంతా నీవు చేసినట్లేనని నీకు నువ్వు నిరూపించుకున్నట్లు. దళిత చైతన్య వేదిక అంటూ నువ్వు చేసింది ఏమిటి? పత్రికల ద్వారా అధికార పార్టీ వాళ్లను, ఆడపిల్లలను వేధించడం తప్పా. ఎక్కడెక్కడి కొండలు,గుట్టలు మాయమై పోయాయి. చెట్లు చామలు ప్రతి దానిలో అవినీతి జరుగుతుంది. మంచినీళ్లు కూడా సరిగా అందించలేని పరిస్థితి. ఇంత జరుగుతూ ఉంటే ఏనాడైనా ఈ అవినీతిపై, ప్రజా సమస్యలపై ఒక్క కథనమైన నువ్వు రాయగలిగావా? ప్రజా సమస్యలను తీర్చుటకై ఒక్క కథనమైన నువ్వు రాశావా ఏ రోజైనా? దళిత చైతన్య వేదిక అని పెట్టి నీ అస్తులు వ్యాపారాలు పెంపొందించు కోవడం తప్ప దళిత వర్గాలకు న్యాయం జరిగేలా ఏ ఒక్క కథనమైన రాయగలిగావా అంటూ ప్రశ్నించారు.

దళిత చైతన్య వేదిక అంటూ నువ్వు దందాలు చేసి కూడ బెట్టుకున్న అస్తులు వాటి విషయాలు అన్ని బయట పెట్టాలి. ఈ ఐదేళ్ల కాలంలో కార్లు కొనుక్కున్నావు అధికార పార్టీని అడ్డం పెట్టుకొని దాష్టికాలు చేశావు. ఏ ఒక్కదానిపైనైనా ఒక్కటంటే ఒక్క కథనమైన నువ్వు రాశావా? దళిత చైతన్య వేదికగా పోరాటాలను చేసావా? అసలు నీ దళిత చైతన్య వేదికకు అర్థమే లేదు. ఆ పేరు పెట్టుకున్నందుకు దానికి సార్థకతే లేదు. దళితులకు న్యాయం చేయలేని దళిత చైతన్య వేదికను మేము పూర్తిగా ఖండిస్తున్నాము, వ్యతిరేకిస్తున్నామని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# ఎన్నికల ప్రక్రియలో బూత్ కన్వీనర్ల పాత్ర కీలకం

▼ మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



**మల్కిపురం (చైతన్యరథం):** ఎన్నికల ప్రక్రియలో బూత్ కమిటీ కన్వీనర్ల పాత్ర కీలకం మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. లక్కవరం యం జి గార్డెన్ లో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమానికి గొల్లపల్లి అధ్యక్షత వహించగా, సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహన రావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ.. రాజోలు నియోజక వర్గంలో ఇప్పటికే ఏడువేల ఓటర్లను గ్రామాలలో లేని ఓటర్లు గాను, చనిపోయిన వారిని గుర్తించ టం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓటర్ వెరిఫికేషన్ మ్యాపింగ్, అట్రిబ్యూషన్, బాట్ ద్వారా ఎలా పనిచెయ్యాలి, ఈ నెల 21 నుండి బి ఎల్ ఏ లు నిర్వహించబోతున్న సర్వేలో బూత్ కమిటీ కన్వీనర్ లు ఎలా వారితో కలిసి పని చెయ్యాలని, ఈ మధ్య కాలంలో ప్రభుత్వం తొలగించిన ఓట్ల పై వేరిఫికేషన్ వంటి విషయాలతో బాటు రియల్ టైం స్ట్రేటజీ గురించి సోషల్ మీడియా, మన టీడీపీ యాప్ వినియోగం గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా బూత్ కమిటీ కన్వీనర్ల కు, ఐటీడీపీ వాళ్లకు స్కిల్ డవలప్మెంట్ పెరుగుతుందని తద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్ర మంలో ముదునూరి చినబాబు రాజు, చెల్లింగి సత్యనారాయణ, ఎంపీపీ కేతా శ్రీనివాస్, గెద్దం సింహ, గుబ్బల శ్రీనివాస్, ముప్పర్తి నాని, రాపాక నవరత్నం, చాగంటి స్వామి, తాడి సత్యనారాయణ, వర్ధినీడి బాబ్జి, ఉల్లంపర్తి భాస్కరావు, చెల్లింగి లీలా శ్రీనివాస్, బత్తుల రవీంద్రనాద్, కట్టా వెంకటరమణ, రాపాక అనంద్ కుమార్, కడలి వెంకటరత్నం, నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా పేరుతో మోసాలు

- గుంటూరు డీఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేత మొహమ్మద్ నసీర్



**గుంటూరు (చైతన్యరథం):** డ్వాక్రా ముసుగులో కొంతమంది అధికార పార్టీ నాయకుల అండతో మోసాలకు పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత మొహమ్మద్ నసీర్ డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. గుంటూరు నగరంలోని సంఘడిగుంట ఐపీడీఎల్ కాలనీ పరిధిలో, నగరంలో అనేక చోట్ల డ్వాక్రా సంఘాల ముసుగులో కొంతమంది ఆర్.పిలు అధికారపార్టీ నాయకుల అండతో అనేక రకాలుగా మోసాలకు పాల్పడుతున్నారని నసీర్ ఫిర్యాదు చేశారు. అనుమానితులను విచారించి బాధితులను ఆదుకోవాలని నసీర్ డీఎస్పీని కోరారు. కొంతమంది అధికార పార్టీ నాయకుల అండతో ప్రతి రుణానికి 10,000 రూపాయలు లంచం తీసుకుంటు న్నారు. అన్ని తెలిసి కూడా మెప్మా అధికారులు చోద్యం చూస్తున్నారు. మహిళల స్వలంబన కోసం డ్వాక్రా సంఘాలను టీడీపీ ప్రోత్సహిస్తే... జగన్ ప్రభుత్వంలోని నాయకులు మాత్రం డ్వాక్రా సంఘాలను దోచుకుంటున్నారని నసీర్ మండిపడ్డారు. డీఎస్పీని కలిసిన వారిలో తెలుగు మహిళలు, నేతలు పాల్గొన్నారు.

## నిడమర్రు మండలంలోని గ్రామాల్లో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు



**నిడమర్రు (చైతన్యరథం) :** పెదనింద్రకొలను, చానమిల్లి గ్రామాలలో క్లస్టర్ 7 మరియు క్లస్టర్ 8 సమావేశాలలో మండల టీడీపీ అధ్యక్షులు ముత్యాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన టీడీపీ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇన్చార్జిలకు, ఇతర ముఖ్య నాయకులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వోటర్ వెరిఫికేషన్, మన టిడిపి యాప్ ఉపయోగాలు, ఆర్ టి ఎస్ సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగింది. గన్ని మాట్లాడుతూ..పార్టీ గెలుపు అంతా పోల్ మేనేజ్మెంట్ మీద ఆధారపడి ఉంది. దొంగ ఓటర్లపట్ల అప్రమత్తంగా ఉండండి. ఈ నెల 21వ తేదీనుంచి ఆగష్టు 21 వ తేదీ వరకు భారత ఎన్నిక కమీషన్ ఆదేశానుసారం జరిగే ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో బి ఎల్ ఓ లతో కలిసి పాల్గొని ఓటర్ల మదింపు చేపట్టండన్నారు.

### నల్లమడ రైతుల పోరాటానికి

# తెలుగుయువత సంఘీభావం

▼ అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడగించి 50 గ్రామాలకు త్రాగునీరు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా గుంటూరు కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు చేపడుతున్న నల్లమడ రైతు సంఘం నేతలకు గుంటూరు జిల్లా తెలుగుయువత నేతలు మంగళవారం తమ సంఘీభావాన్ని తెలియజేశారు. దీక్షచేస్తున్న వారితో కలిసి నిరసన తెలియజేస్తున్న తెలుగుయువత నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వారిని నల్లపాడు స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిని మాజీ మంత్రి వడ్డే శోభనాదేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడగించాలని తలంపుతో 270 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేసారని, ఈ వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌తో ఆ కార్యాన్ని రద్దు చేసి 50 వేల ఎకరాల రైతుల పొట్ట కొట్టారని 50 గ్రామాల ప్రజలకు త్రాగునీరు రాకుండా గండి కొట్టారని గుంటూరు ఛానెల్ పొడిగించే వరకు నల్లమడ రైతాంగానికి తెలుగుయువత అండగా ఉంటుందని వారి పోరాటాల్లో పెద్దఎత్తున భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ప్రచార కార్యదర్శి గింజుపల్లి వెంకటేశ్వరావు, గుంటూరు రురల్ మండల టీడీపీ అధ్యక్షులు ఇమ్మడి మల్లికార్జునరావు, ఎపి కాంగ్రెస్ కిసాన్ ఉపాధ్యక్షులు లావు అంకమ్మ చౌదరి, అమరావతి దళిత బహుజన జెఏసి కన్వీనర్ చిలకా బసవయ్య, నిమ్మగడ్డ గోపి నాథ్ ,తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిది షేక్ షుకూర్, జిల్లా ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు, కార్యదర్శి మాచవరపు దాసు, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి ఉగ్గిరాల మార్కండేయులు, తెలుగుయువత నాయకులు సన్నపు ఆదిత్య రెడ్డి, బుల్లా కుమార్ బాబు వివిధ పౌర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

### మంచినీటి ఎద్దడి నివారించేందుకు

# 13కోట్ల వ్యయంతో బృహత్తర కార్యక్రమం

- ఎంపీ నిధుల నుండి 2 ట్రాక్టర్ ఇంజన్లు, 5 వాటర్ ట్యాంకర్లు
- మరో 250 ట్యాంకర్లు సిద్ధం
- ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)



**విజయవాడ (చైతన్యరథం):** మంచినీటి ఎద్దడి నివారించేందుకు 13కోట్ల వ్యయంతో బృహత్తర కార్యక్రమం ఎంపీ కేశినేని నాని ప్రారంభించారు. కొండపల్లి మున్సిపాలిటీలోని ప్రజల త్రాగు నీటి అవసరాలు తీర్చడం కోసం తన ఎంపి నిధుల నుండి మంజూరు చేసిన 2 ట్రాక్టర్ ఇంజన్లు , 5 వాటర్ ట్యాంకర్లు, చిలుకూరు గ్రామ పంచాయితీ కోసం ఒక వాటర్ ట్యాంకర్‌ను పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేనిభవన్ వద్ద కొండపల్లి మున్సిపల్ అధికారులకు ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అందచేశారు. ఈ కార్యక్రమంలోఎంపి కేశినేని నాని మాట్లాడుతూ.. విజయవాడ పార్లమెంటు పరిధిలో మంచి నీటి కొరత లేకుండా నా వంతుగా బాధ్యతగా చర్యలు చేపట్టానని ఆయన అన్నారు. ఎంపి నిధుల ద్వారా వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం, గ్రామా లకు వాటర్ ట్యాంకర్లు అందచేస్తున్నా మన్నారు. ఇప్పటికే అనేక గ్రామాలకు వాటర్ ట్యాంకర్లు పంపించామని, మరో 250ట్యాంకర్లు సిద్ధం చేస్తున్నామని, ప్రతి వారం వీటిని పంపిణీ చేసేలా కార్యక్రమాలు చేపట్టనున్నామని ఆయన అన్నారు. భారతదేశంలోనే ఈ విధంగా ఎవరూ చేయలేదని. నేడు కొండపల్లి మున్సిపాలిటీకి యాభై లక్షల బడ్జెట్‌తో ఆరు వాటర్ ట్యాంకర్లు, రెండు ట్రాక్టర్ ఇంజన్లు అధికారులకు అప్పగించా మని ఎంపీ కేశినేని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, కమీషనర్ కోరిక మేరకు ట్యాంకర్లు అందజే శామన్నారు. ఇదే విధంగా అన్ని గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా ట్యాంకర్లు సరఫరా చేస్తామని భరోసా నిచ్చారు. అందరి దాహార్తిని తీర్చాలనేది ఎన్టీఆర్ లక్ష్యమని, చంద్రబాబు స్ఫూర్తితో ముందుకు సాగుతున్నానని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొండపల్లి మునిసిపల్ కమిషనర్ , బొమ్మసాని సుబ్బారావు, గన్నే వెంకటనారాయణ ప్రసాద్(అన్న) మల్లెల శ్రీనివాస్ బాబు, కాజా రాజ్ కుమార్, ఛైర్మన్ శ్రీ చిట్టిబాబు, కౌన్సిలర్లు అమ్మాజీ,



భూలక్ష్మి ,అరుణ కుమారి, కరిమికొండ బాలాజీ రావు, చల్లా వెంకట్రావు, అందే చిట్టిబాబు, హైదర్,దాసు, కోటేశ్వరరావు, హేమంత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# రాష్ట్రం, రైతులు బాగుపడాలన్న చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

**- భవిష్యత్‌కు భరోసా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**



**నగల్లపాడు (చైతన్యరథం):** రైతులు బాగుపడాలన్న, రాష్ట్రం బాగుపడాలన్న మన అధినేత చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియా అన్నారు. చాగలమర్రి మండలం నగల్లపాడు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టో పథకాలను మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రజలకు వివరించారు. భూమా అఖిలప్రియ మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో ఉన్నప్పుడు మన రాష్ట్రంలో రైతులకు ఎన్ని ఇబ్బందులు, సమస్యలు, కష్టాలు వచ్చిన, రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండి రైతుల సమస్యలకు స్పందించి రైతుల సమస్యల పరిష్కారం చేసిన ఘనత మన నారా చంద్ర బాబు నాయుడుకే దక్కుతుంద న్నారు. ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం చూసుకుంటే రైతే రాజు అవుతాడని చెప్పి రైతులను మోసం చేసి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడు కూడా లేకుండా పోయాడని ఆమె అన్నారు.

ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయిపోయిన ఇప్పటివరకు రైతుల సమస్యలను పరిష్కరించలేకపోయిందని, రైతులకు పంట నష్టం జరుగుతున్న, రైతులు ఇబ్బందులు పడుతున్న ఏ ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం చెల్లించని పరిస్థితిలో ఈ ప్రభుత్వం వుందని రైతులు బాగుపడాలన్న, రాష్ట్రం బాగుపడాలన్న మన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలన్నారు. కాబట్టి రైతులు, ప్రజలు అందరు గమనించి రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి గెలిపించి రైతులను, మనరాష్ట్రాన్ని కాపాడుకుందామని తెలిపిన మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

---

# అమర్నాథ్ గౌడ్ మృతికి జగన్‌రెడ్డి కారణం

- పామర్రు నియోజకవర్గ మొవ్వ మండలం కోసూరులో అమర్నాథ్ గౌడ్‌కు తెలుగు మహిళల నివాళి



పామర్రు (చైతన్యరథం): పసికందును కూడా అత్యంత పాశవికంగా హత్యలు చేయడం జగన్ రెడ్డి పాలనలోనే చూస్తున్నాం. సోదరిని వేధిస్తున్నారని తల్లిదండ్రు లకు చెబితే పెట్రోల్ పోసి నిప్పెడ తారా.? రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ హత్యకు జగన్ రెడ్డి ప్రధాన కారణ మని జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి మైనేని ఇందిర ధ్వజమెత్తారు. పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం క్రోసూరులో అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు.అమర్నాథ్ గౌడ్ తల్లి కడుపుకోత, ఆమె కంట్లోంచి వచ్చిన ప్రతి కన్నీటి చుక్క సునామీలా మారి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని తుడిసిపెట్టేయడం ఖాయం అని హెచ్చరించారు. కార్యక్ర మం లో కృష్ణాజిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు మాధవి, గుత్తికొండ పద్మ, నాగమణి, నాగలక్ష్మి, అరుణ కుమారి సహ పలువురు మహిళలు పాల్గొన్నారు.

---

### తెలుగు యువత ఆధ్వర్యంలో

# మిషన్ రాయలసీమ కరపత్రాల పంపిణీ



**తిరుపతి (చైతన్యరథం):** మిషన్ రాయలసీమ తిరుపతి పార్లమెంట్ తెలు గు యువత ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ కరపత్రాలను టీ షాప్, పూలదుకాణం, విద్యార్థులకు, వ్యాపార స్తులకు మిషన్ రాయలసీమ గురించి వివరిస్తూ మినీమేనిఫెస్టో గురించి వివరిం చడం జరిగింది. ఈ కార్యక్రమం తిరుపతి పంచముఖ ఆంజనేయస్వామి గుడి నందు నాలుగు కాళ్ల మండపం వరకు గాంధీ రోడ్డు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు ఆర్ పి శ్రీనివాస్. రజినీ కాంత్ నాయుడు. పెరుమాళ్ మధు. శేషాద్రి నాయుడు. మరి తిరుపతి పార్ల మెంటు అధ్యక్షుడు కృష్ణ యాదవ్. తిరుపతి పార్ల మెంట్ ఉపాధ్యక్షుడు.శ్రీనివాస్ యాదవ్ తిరుపతి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు. సందీప్ మరియు తిరుపతి యువత నాయకులు రఫీ .లోకేష్ రాయల్.కేశవ, గిరి .వెంకట్ రెడ్డి .అర్జున్. చందు. పలువురు తెలుగుదేశం యువత నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ప్రతిపక్షాల కూటమి పేరు 'ఇండియా'




**బెంగళూరు:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలనుకుంటున్న ప్రతి పక్ష పార్టీలు తమ కూటమికి పేరు నిర్ణయించటంలో పెద్ద ముందడుగు వేశాయి. తమ కూటమి పేరు ఇండియా (ఐఎన్‌డిఐఏ) అని ప్రకటించాయి. ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూసివ్ అలయెన్స్ (భారత జాతీయ సమష్టి అభివృద్ధి కూటమి) -ఇండియా పేరుతో తమ కూటమి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఢీ కొంటుందని కూటమి పేరు ప్రకటిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. భేటీ అనంతరం 26 పార్టీలకు చెందిన నేతలందరూ ఉమ్మడి ప్రెస్‌మీట్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఖర్గే మాటిరలడు తూ కూటమి పేరుపై నేతలంతా సుముఖత, ఏకాభి ప్రాయం వ్యక్తం చేశారన్నారు. ఈ పేరుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచించార న్నారు. ప్రధాన మంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి లేదని చెప్పారు. భారతదేశ ఆత్మ, రాజ్యాంగం, లౌకికవా దం, సాంఘిక న్యాయం, ప్రజాస్వామ్యాలను పరిరక్షి ంచడంపై మాత్రమే తమ పార్టీకి మక్కువ ఉంద న్నారు. కూటమి పార్టీల మధ్య రాష్ట్ర స్థాయిల్లో విభేదాలు ఉన్నప్పటికీ అవి అధిగమించలేనంత పెద్దవి కావన్నారు. దేశాన్ని, ప్రజలను కాపాడటం కోసం వాటిని పక్కన పెట్టవచ్చునని చెప్పారు. ప్రజలు ద్రవ్యోల్బణంతో బాధపడుతున్నార న్నారు. నిరుద్యో గంతో బాధ పడుతున్న యువత కోసం, హక్కుల అణచివేతకు గురవుతున్న పేదలు, దళితు లు, గిరిజనులు, మైనారిటీల కోసం వాటిని వదిలిపె ట్టవచ్చునని చెప్పారు. ప్రతిపక్షాల తొలి భేటీ పాట్నా లో జరగగా రెండో సమావేశం బెంగళూరులో నిర్వ హించారు. మూడో సమావేశం ముంబైలో జరుగుతు ందని ఖర్గే చెప్పారు. ఆ సమావేశంలో కూటమికి ఉమ్మడి కనీస ప్రణాళిక (కామన్ మినిమం ప్రోగ్రాం) ఖరారు చేస్తారన్నారు. 11 మంది సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తారన్నారు. కమిటీ కన్వీనర్‌గా ఒక సీనియర్ నేతని నియమిస్తారన్నారు.

### ఇండియా అనే భావనపై దాడి జరుగుతోంది: రాహుల్ గాంధీ

ఈ సమావేశంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఇండియా అనే భావనపై దాడి జరుగు తోంది. ఇండియాను నరేంద్ర మోదీ సన్నిహితులైన కొంతమంది వ్యాపారులకు అప్పగిస్తున్నారు. ఇది భారత్ కోసం జరుగుతున్న పోరాటం. అందుకే ఇండియా పేరును ఖరారు చేశాం. ఎన్డీఏ వర్సెస్ ఇండియా, నరేంద్ర మోదీ వర్సెస్ ఇండియా, భారత రాజ్యాంగం, దేశ ప్రజల గొంతు, దేశం అనే గొప్ప భావనపై దాడిని మేము నిలువరిస్తున్నాం. భారత్ అనే భావనకు ఎదురు నిలబడితే ఎవరు గెలుస్తారో మనందరికీ తెలుసు అని రాహుల్ గాంధీ ఎన్డీయే కూటమిని హెచ్చరించారు.

### ఎన్డీయే.. ఇండియాను చాలెంజ్ చేయగలవా: మమతా బెనర్జీ

బెంగళూరులో ప్రతిపక్ష పార్టీల సమావేశం బాగా జరిగిందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణ మూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. తమ కూటమిని ఇండియా అని పిలుస్తామన్నారు. ఇంగ్లీష్‌లో ఇండియా, భారత్ అని పిలవొచ్చు అని అన్నారు. ఎన్డీయే.. ఇండియా కూటమిని సవాలు చేయగలవా? అని ఛాలెంజ్ చేశారు. మాతృభూమిని తాము ప్రేమిస్తామని, ఈ దేశ భక్తులం తామేనని అన్నారు. దేశం కోసం, ప్రపంచం కోసం, రైతుల కోసం, అందరి కోసం ఉన్నామని మమతా బెనర్జీ అన్నారు. ఇక బెంగళూరులో నిర్వహించిన ఈ ప్రతిపక్ష సమావేశానికి దేశవ్యాప్తంగా ఉన్న 26 పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరపున అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఇక బీహార్ సీఎం నితీశ్ కుమార్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సహా వివిధ పార్టీల నేతలు హాజరయ్యారు. ఇక సమావేశం మొదటి రోజు గైర్హాజరైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ రెండో రోజు హాజరయ్యారు.

# జమ్మూకశ్మీరులో నలుగురు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్:** జమ్మూ కశ్మీరులో ఉగ్రవాదుల చొరబాటు యత్నాన్ని భద్రతా దళాలు భగ్నం చేశాయి. ఈ సందర్భంగా జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఘటన సోమవారం రాత్రి 11.30 గంటలకు పూంచ్‌లోని సింధారా ప్రాంతంలో జరిగింది. చొరబాటు యత్నాన్ని అడ్డుకునే క్రమంలో కేంద్ర బలగాలకు ఉగ్రవాదులకు, మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇండియన్ ఆర్మీకు చెందిన సైనికులు, రాష్ట్రీయ రైఫిల్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా సింధారా, పూంచ్ ప్రాంతాల్లో ఉగ్రవాదుల కోసం గాలింపు చేపట్టారు. ఉగ్రవాదుల ఏరివేత కోసం కేంద్ర బలగాలు డ్రోన్లను రంగంలోకి దింపాయి. ఈ కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతం అయ్యారు. హతమైన ఉగ్రవాదులు పాకిస్తానీయులుగా భావిస్తున్నారు.

# అలాంటి కూటములు ఎప్పుడూ గెలవలేవు



**న్యూఢిల్లీ:** ప్రతికూలత, ద్వేషం పునాదులుగా ఏర్పడిన కూటములు ఎన్నడూ గెలవలేవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగళూరులో ప్రతిపక్ష పార్టీలు తమ కూటమికి 'ఇండియా' అని పేరు పెట్టుకుని, ప్రధాని నరేంద్ర మోదీ సర్కారుపై యుద్ధం ప్రకటించిన కొద్దిసేపటికే దేశ రాజధాని న్యూఢిల్లీలో బీజేపీ సారథ్యంలో 38 పార్టీలతో కూడిన ఎన్డీఏ మెగా భేటీ ఆరంభమైంది. భేటీకి హాజరైన నేత లను ప్రధాని మోదీ పలకరించారు. ఈ సందర్భంగా పార్టీల నేతలందా గజమాలను ప్రధాని మెడలో వేశారు. అనంతరం ఈ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ ప్రతిపక్షాల కూటమిపై పదునైన విమర్శల తో దాడి చేశారు. వంశపారంపర్య, అవినీతితో నిండిన కూటములతో దేశం నష్టపోతుందన్నారు. వాళ్లు రాష్ట్రాల్లో కొట్టుకుంటారు.. కేంద్రంలో కలిసి పోటీ చేస్తారట.. అంటూ ఎద్దేవా చేశారు. ఎన్‌డిఎ అంటే న్యూ ఇండియా, డెవలప్డ్ నేషన్, ఆస్పిరేషన్ ఆఫ్ పీపుల్ అని భాష్యం చెప్పారు. ఇది బలవంతపు కూటమి కాదని, సహకారంతో కూడుకున్న దని ఆయన అన్నారు. గాంధీ, అంబేద్కర్‌లు ఊహించిన విధంగా ఎన్డీయే సామాజిక న్యాయం చేస్తోందన్నారు. ఎన్డీఏతో కలిసి వచ్చిన అన్ని పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుండి మా ప్రియమైన భాగస్వాములు హాజరుకావడం చాలా సంతోషకరమైన విషయం. మాది దేశ పురోగతి కోసం పని చేస్తున్న, ప్రాంతీయ అకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నిస్తున్న కాల పరీక్షకు తట్టుకుని నిలిచిన కూటమి అని ఈ సమావేశానికి ముందు మోదీ ట్వీట్ చేశారు.

# కొడుకు కాలేజ్ ఫీజు కోసం తల్లి ప్రాణత్యాగం



**సేలం:** కొడుకు పెద్ద చదువులు చదవాలనే కోరికతో, అతడి కాలేజీ ఫీజల కోసం ఓ తల్లి తన ప్రాణాన్నే త్యాగం చేసింది. తాను ప్రమాదంలో చనిపోతే ప్రభుత్వం పరిహారం ఇస్తుందని ఆమెను ఎవరో తప్పుదోవ పట్టించారు. పాపం ఆ మాటలు గుడ్డిగా నమ్మిన ఆమె ప్రభుత్వం ఇచ్చే పరిహారం కొడుకు ఫీజులకు ఉపయోగపడుతుందనే ఆలోచన తో వేగంగా దూసుకొస్తున్న బస్సుకు ఎదురెళ్లింది. బస్సు బలంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. తాను చనిపోయినా తన పిల్లల చదువు సాగితే చాలని ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనా డులోని సేలంలో జరిగిన ఈ విషాద ఘటన అక్కడున్న సీసీ టీవీ కెమెరాలలో రికార్డయింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ వీడియో నెటిజన్లను కన్నీరు పెట్టిస్తోంది. సేలం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాపాతి (45) పారిశు ధ్య కార్మికురా లిగా పనిచేస్తోంది. భర్త నుంచి విడిపోయి పిల్లలను ఒంటరిగా పెంచుకుంటోంది. తనకు వచ్చే వేతనం ఖర్చులకే సరిపోకపోవడంతో కొడుకు కాలేజీ ఫీజు కట్టడం పాపాతికి భారంగా మారింది. కూతురు ఇంజనీరింగ్ అఖరి సంవత్సరం, కొడుకు ప్రైవేటు కాలేజీలో పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతున్నారు. కొడుకు ఫీజు కోసం 45 వేల రూపాయలు అవసరమయ్యాయి. కష్టాలతో సతమతమవుతున్న పాపాతి కాలేజీ ఫీజు కట్టడానికి అప్పు కోసం ప్రయత్నించి విఫలమైంది. ఈ క్రమంలోనే బస్సు కింద పడి చనిపోతే ప్రభుత్వం నష్ట పరిహారం ఇస్తుందని ఎవరో పాపాతిని తప్పుదోవ పట్టించినట్లు తెలుస్తోంది. దీంతో పిల్లలు ప్రయోజకులుగా ఎదగాలని, అందుకు తను చనిపోవాలని తీవ్ర నిర్ణయం తీసుకుంది. రోడ్డు దాటుతున్నట్లు నటిస్తూ వేగంగా వస్తున్న బస్సుకు ఎదురువెళ్లింది. బస్సు ఢీ కొనడంతో రోడ్డు మీద ఎగిరిపడింది. తీవ్రగాయాల కారణంగా పాపాతి అక్కడికక్కడే చనిపోయింది. అయితే ఈ విషయాన్ని ఆమె కొడుకు ఖండించాడు. తన ఫీజు బంధువులు చెల్లించారని చెప్పాడు.

# అమెరికా, యూరప్‌ల్లో వేడి సెగలు



**వాషింగ్టన్:** భూమి ఉత్తరార్ధగోళంలో వేడిగాలులు, కార్చిచ్చు చెలరేగడంతో ఉష్ణోగ్రతలు కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఉత్తర అమెరికా, యూరప్, కొన్ని ఆసియా దేశాల్లో వేడి సెగలు రేగుతున్నాయి. మండే ఎండలతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ఆయా ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి. గ్రీస్‌లోని ఏథెన్స్ సమీపంలో, ప్రముఖ బీచ్ టౌన్ లౌట్రాకిలో బలమైన గాలులతో అడవి మంటలు చెలరేగాయి, ఇక్కడ యువకుల సెలవు శిబిరాలు మంటల్లో చిక్కుకున్నాయి. సెలవు శిబిరాల్లో ఉన్న 1,200 మందిని మేము రక్షించామని లౌట్రాకి మేయర్ గియోర్గోస్ జికియోనిస్ చెప్పారు. కౌవరాస్ మరియు ఏథెన్స్ సమీపంలోని లాగోనిస్సీ, అనవిస్సోస్, సరోనిడా రిసార్ట్‌లలో కూడా ఎమర్జెన్సీ సేనలు కార్చిచ్చులను అదుపు చేసేందుకు పోరాడుతున్నాయి. ఆ ప్రాంతంలో అనేక గృహాలు కాలిపోయాయి. ఈ విపరీత వాతావరణం... మానవ ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థలు, ఆర్థిక వ్యవస్థలు, వ్యవసాయం, ఇంధనం, నీటి సరఫరాలపై పెను ప్రభావం చూపుతోంది" అని ప్రపంచ వాతావరణ సంస్థ సెక్రటరీ జనరల్ పెట్టేరి తాలస్ అన్నారు. ఇటలీ రాజధాని రోమ్‌లో, సోమవారం ఉష్ణోగ్రతలు దాదాపుగా 39 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకున్నాయి. చైనా దేశంలోని వాయువ్య ప్రాంతంలో ఎండలు కొత్త గరిష్ఠ స్థాయికు చేరుకున్నాయి. జిన్‌జియాంగ్ ప్రాంతంలోని గ్రామమైన సన్‌బావోలో ఇక్కడ ఉష్ణోగ్రతలు 52.2 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకున్నాయి, ఇది ఆరేళ్ల క్రితం గరిష్టంగా ఉన్న 50.6 డిగ్రీలను అధిగమించింది. జపాన్‌లోని 47 ప్రావిన్స్‌లకు 32 చోట్ల వేడి గాలుల హెచ్చరికలు జారీ చేశారు. 60 మంది వడ దెబ్బ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురి కాగా 51 మందిని టోక్యోలోని ఆసుపత్రికి తరలించారు. సైప్రస్‌లో, వచ్చే గురువారం వరకు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకంటే కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇక్కడ 90 ఏళ్ల వృద్ధుడొకరు వడదెబ్బతో చనిపోయాడు. మరో ముగ్గురు ఆసుపత్రి పాలయ్యారని ఆరోగ్య అధికారులు తెలిపారు. యూరప్‌లో రోమ్, బోలోగ్నా, ఫ్లోరెన్స్‌తో సహా 16 నగరాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

అమెరికాలోని కాలిఫోర్నియా డెత్ వ్యాలీ, భూమిపై అత్యంత వేడిగా ఉండే ప్రదేశాలలో ఒకటి. ఆదివారం మధ్యాహ్నం ఇక్కడ ఉష్ణోగ్రత దాదాపుగా 52 డిగ్రీలకు చేరుకుంది. అరిజోనాలో, రాష్ట్ర రాజధాని ఫీనిక్స్‌లో సోమవారం మధ్యాహ్నం ప్రారంభంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరుకున్నాయి. అమెరికా జాతీయ వాతావరణ సంస్థ కనీసం వచ్చే ఆదివారం వరకు ఇదేస్థాయిలో గరిష్ఠ స్థాయిలను అంచనా వేస్తోంది, అయితే రాత్రిపూట కూడా కనిష్టంగా 32 డిగ్రీలకంటే ఎక్కువగా ప్రమాదకరంగా పెరుగుతాయని హెచ్చరించింది. దక్షిణ కాలిఫోర్నియాలో, లాస్ ఏంజిల్స్‌కు తూర్పున ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా అనేక ప్రాంతాల్లో కార్చిచ్చులు చెలరేగాయి. రాబిట్ ఫైర్ అని పిలువబడే అతిపెద్ద కార్చిచ్చులో వేలాది ఎకరాల అటవీ ప్రాంతం దగ్ధమయింది. పొరుగున ఉన్న కెనడాలో, సోమవారం 882 ప్రాంతాల్లో కార్చిచ్చులు వ్యాపించి ఉన్నాయి. వేడిగాలులతో పాటు ఆసియాలోని కొన్ని ప్రాంతాలు కుండపోత వర్షంతో అతలాకుతలం అవుతున్నాయి. దక్షిణ కొరియాలో ఇటీవలి వరదలు, కొండచరియలు విరిగిపడటంతో కనీసం 40 మంది మరణించిచారు.

## దక్షిణ కొరియా తీరంలో అమెరికా అణు జలాంతర్గామి

### - నాలుగు దశాబ్దాల తరువాత తొలిసారి



**సియోల్:** 1980ల తర్వాత మొదటిసారిగా అమెరికా అణ్వాయుధ బాలిస్టిక్ క్షిపణి సహిత జలాంతర్గామి (ఎస్ఎస్‌బీఎన్) మంగళవారం దక్షిణ కొరియా తీరానికి చేరుకుంది. ఉత్తర కొరియా అణు బెదిరింపులు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో దక్షిణ కొరియాకు మద్దతుగా అమెరికా అణు జలాంతర్గామి ఆ ప్రాంతానికి చేరుకుంది.

వైట్ హౌస్ ఇండో-పసిఫిక్ కోఆర్డినేటర్ కర్ట్ కాంప్‌బెల్ ఈ అరుదైన సందర్శనను ధృవీకరించారు, గత ఏప్రిల్‌లో వాషింగ్టన్‌లో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్, అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ మధ్య జరిగిన శిఖరాగ్ర సమావేశం కుదిరిన భద్రతా సహకార ఒప్పందం మేరకు ఈ జలాంతర్గామిని పంపించారు. సుదూర లక్ష్యాలను ఛేదించగల శక్తిమంతమైన క్షిపణులను అభివృద్ధి చేసిన ఉత్తర కొరియాను అడ్డుకునేందుకు దక్షిణ కొరియాకు విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, సుదూర బాంబర్లు వంటి మరిన్ని వ్యూహాత్మక ఆయుధాలను అమెరికా అందించనుంది.

## 28 ఉక్రెయిన్ డ్రోన్‌లు ధ్వంసం

రష్యా ప్రకటన

**మాస్కో:** రష్యా దళాలు 28 ఉక్రెయిన్ డ్రోన్‌లను రాత్రికి రాత్రే క్రిమియాపై కూల్చివేసినట్లు మాస్కో రక్షణ మంత్రిత్వ శాఖ స్థానిక అధికారి మంగళవారం తెలిపారు. ఉక్రెయిన్ బలగాలు రాత్రి పంపిన పదిహేడు డ్రోన్‌లను ధ్వంసం చేశామని, మరో 11 డ్రోన్‌లను ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా పనికి రాకుండా చేశామని తెలిపింది. ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పారు. మరణాలు కూడా లేవు.

రష్యా దళాలపై ఉక్రెయిన్ ఎదురుదాడి చేస్తున్నందున ఇటీవలి వారాల్లో క్రిమియాలో డ్రోన్ దాడులు పెరిగాయి. క్రిమియాను రష్యా 2014లో ఉక్రెయిన్ నుండి స్వాధీనం చేసుకుంది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన క్రిమియా ద్వీపకల్పాన్ని వెనక్కి తీసుకునేందుకు ఉక్రెయిన్ చేసిక ప్రయత్నాలు ఫలించలేదు.

## దక్షిణ కొరియాలో వర్షాల కారణంగా గల్లంతైన వారి కోసం గాలింపు

**సియోల్:** దక్షిణ కొరియాలో వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో లోయల్లో తప్పిపోయిన తొమ్మిది మంది వ్యక్తుల కోసం రెస్క్యూ టీమ్ మంగళవారం గాలింపు చర్యలు చేపట్టింది. సహాయక చర్యల్లో పాల్గొనెందుకు 10,000 మందికి పైగా సైనికులను రంగంలోకి దించారు. గత 10రోజులుగా దక్షిణ కొరియాలో కురుస్తున్న వర్షాలకు 41 మంది మృతి చెందారు, తొమ్మిది మంది గల్లంతయ్యారు. వర్షాల కారణంగా దాదాపు 12,780 మంది ప్రజలు ఖాళీ చేయవలసి వచ్చింది. దాదాపు 28,000 గృహాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. తప్పిపోయిన వ్యక్తుల జాడకోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు.

## అమెరికాలో ఘోరం

చెల్లిని కాల్చి చంపిన మూడేళ్ల బాలుడు



**శాండియాగో:** అగ్రరాజ్యం అమెరికాలో ఘోరం జరిగింది. అనుకోకుండా మూడేళ్ల బాలుడు తన చెల్లిపై తుపాకీ పేల్చడంతో ఆ పాప చనిపోయింది. కాలిఫోర్నియా రాష్ట్రం శాండియాగోలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శాండియాగో కౌంటీలోని ఫాల్‌బ్రూక్ అనే ప్రాంతంలో ఓ ఇంట్లో మూడేళ్ల బాలుడు హ్యాండ్‌గన్‌తో ఆడుకుంటున్న సమయంలో బాలుడి చేతిలోని తుపాకీ పేలింది. దాంతో ఎదురుగా ఉన్న అతడి సోదరి తలకు బులెట్ తగిలింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కి తరలించారు. కానీ, అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. అమెరికాలో గన్‌కల్చర్ పెట్రేగిపోతోంది. ఆ దేశంలో జరిగే హత్యల్లో 79శాతం గన్‌లు ఉపయోగించి జరుగుతున్నవేనని తెలుస్తోంది.

చైతన్యరథం

# జగన్ రెడ్డి మూర్ఖత్వం, మొండితనం, మోసం - పోలవరానికి శాపం

## జగన్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలు

- పోలవరం టెండర్ల రద్దు వద్దని వారించిన కేంద్రం
- పీపీఏ వ్యతిరేకించినా రివర్స్ టెండరింగ్
- దాదాపు ఏడాదికిపైగా పనులు నిలిపివేత
- నిధులు అడగకుండా కేంద్రానికి తాకట్టు



ఆదుకోండి

- ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కోసం రోడ్డెక్కిన నిర్వాసితులు
- అధికారులు, సర్కార్ తీరు పై బాధితుల ఆగ్రహం

ఏలూరు ప్రభన్యూస్ బ్యూరో :

## వాటి పర్యవసానాలు

- 4 ఏళ్ళలో కేవలం 7% పనులు
- కట్టిన ఏడాదిలోనే గైడ్‌బండ్ కుంగిపోయింది
- డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది
- కొత్త ఎత్తిపోతల నిర్మాణం
- పోలవరాన్ని బ్యారేజిగా మార్చే ప్రయత్నం
- నిర్వాసితులు గాలికి
- నిధులు రాబట్టటంలో విఫలం

